

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 29 డిసెంబర్ 2024 పేజీలు 12


## ఆల్వాల్‌లో ప్రారంభనికి నోచుకోని

# ప్రభుత్వ ఆసుపత్రి


- బిల్లులు రాలేదని ఆసుపత్రి భవనానికి తాళం వేసిన కాంట్రాక్టర్
- రాష్ట్ర ఆర్థిక మంత్రితో మాట్లాడి త్వరలో ప్రజలకు వైద్య సేవలు అందేలా చూస్తాం : ఎంపి.ఈటల




ఆల్వాల్, మేజర్ న్యూస్ : అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం పరిశీలించారు. నిర్మాణం పూర్తి చేసి ఏడెనిమిది నెలలు అయినా ఇంకా ప్రజలకు వైద్య సేవలు అందక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి త్వరలో ప్రారంభించేలా చూస్తానని స్థానికులకు ఎంపీ ఈటల రాజేంద హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : గతంలో ఇక్కడ ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ పేదలకు మంచి వైద్యం అందించేదని, కానీ కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా ..పాత బిల్డింగ్ స్థానంలో కొత్త బిల్డింగ్ కడితే మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు అని భావిస్తే.. బిల్డింగ్ పూర్తి చేసి ఎనమిడి నెలలు గడిచిన నిర్మాణం తాలుకు డబ్బులు రాలేదని కాంట్రాక్టర్ తాళాలు వేసుకోవడంతో అనేక నెలలుగా వైద్య సేవలు నిలిచిపోయాయని వాపోయారు. గతం లో ఈ ఆసుపత్రి ఎన్నో సేవలందించిందని నేడు ఎందుకిలా ఉండిపోవాలసి వచ్చిందని ప్రశ్నించారు. రాజకీయ పట్టింపులు, కాంట్రాక్టు బిల్లులు రాకపోవడం, పెద ప్రజల వైద్యంపట్ల నిర్దిష్టమైన విధానం లేకపోవడం, పట్టింపు లేకపోవడం ఒకింత బాధ కలిగిస్తుందన్నారు. మిగతా 2లో



# పీజేఆర్‌కి ఘన నివాళి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ :మాజీ సీఎల్పీ నాయకులు, మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు పి జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని టి పి సి సి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్, మిగతా 2లో



# త్వరలో వసతి గృహం ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో ప్రత్యేక అవరాలుగల పిల్లలకోసం త్వరలో వసతి గృహంను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వికలాంగుల హక్కుల చట్టం-2016 హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్,చైర్మన్ అయిన అనుదీప్ దురిశెట్టి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకోసం హోమ్ త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన విషయాలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లా కమిటీ మెంబర్ సెక్రటరి ,సహాయ సంచాలకులు, వికలాంగులు వయో వృద్ధులు,ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారిక శాఖ హైదరాబాద్ జిల్లా, రాజేందర్ జిల్లాలో మిగతా 2లో

## ప్రజా సమస్యలపై అధికారులు

# సత్వరమే స్పందించాలి

## ఎమ్మెల్యే వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వివేకానంద్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద రాత్ర వేళల్లో చెత్తను అక్రమంగా డంపింగ్ చేయడం వల్ల దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధికారులతో కలిసి అక్రమ డంపింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యనందించాలి

● విద్యాశాఖ కమిషనర్ ఏ. శ్రీ దేవసేన ● ఘనంగా శ్రీనగర్ కాలనీ బ్రైట్ హైస్కూల్ 30 వ వార్షికోత్సవ వేడుకలు







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యనందించాలని విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీ దేవసేన సూచించారు. శ్రీనగర్ కాలనీలోని బ్రైట్ హైస్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు 'ఐక్యత' పేరుతో శనివారం సాయంత్రం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ శ్రీ సాగి రామకృష్ణంరాజు ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ దేవసేన మాట్లాడు తూ విద్యార్థులకు సెల్‌ఫోన్లను వీలైన ంత దూరం ఉంచాలన్నారు. అదేవిధ ంగా డ్రగ్స్‌ను దరిచేరని వ్వవద్దని, ముఖ్యంగా ఒత్తిడిలేని విద్యను అందిం చడానికి అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులు కృషి చేయాలని సూచిం చారు. టీఆర్ఎస్ఎంఏ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కే.ఉమా మహేశ్వ రరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు అన్ని రంగాల్లో తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. అదేవిధంగా తగిన సమయాన్ని తల్లిదండ్రులు పిల్లలతో కేటాయించేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్కూల్ కరస్పాండెంట్ ఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాలయం అనేది నాలుగు స్థంబాలతోనే నిలుస్తుందని, ఆ నాలుగు స్థంభాల్లో ఒకటి విద్యార్థులు, రెండవది తల్లిదండ్రులు, మూడవది ఉపాధ్యాయులు, నాల్గవది యాజమాన్యం అని, ఈ నాలుగు సరిగ్గా ఉన్నప్పుడే విద్యాలయం అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా మనదేశం భిన్న సంస్కృతులు, భిన్న మతాలతో కూడుకుని ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం ఉండడం విశేషమన్నారు. అందుకే తమ స్కూల్ 30 వ వార్షికోత్సవ వేడుకలకు 'ఐక్యత' అనే పేరుతో ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గిరిజ తదితరులు మాట్లాడారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్ అజంతా గేట్ ఏదురుగా అందంగా ముస్తాబు అయిన అకింత్ స్టూడియో గ్రూప్‌వారి కియాంశ్ ఫర్‌నిషింగ్ స్టాల్




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: జనవరి,1వ తేదినుంచి నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభం అవుతున్న 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్‌లో ఈసారికూడ అజంతా గేట్ ఏదురుగా ఏ యూనిట్ ఆఫ్ అంకిత్ స్టూడియోకు సంబంధించిన "కియాంశ్" ఫర్‌నిషింగ్ స్టాల్ ఏగ్జిబిషన్‌లో అందంగా ముస్తాబు అయ్యింది. ఈ సందర్భంగా అంకిత్ యూనిట్ నిర్వాహకులు గత 15 రోజులనుంచి స్టాల్ నిర్మాణంకు సంబంధించిన పనులను శరవేగంగా చేపడుతున్నారు. నుమాయిష్‌కి ప్రవేశించే అజంతా గేట్ ఏదురుగానున్న "కియాంశ్ " ఫర్‌నిషింగ్ స్టాల్ ఉండడంవల్లనే, సంస్థ యాజమాన్యం ఎంతో శ్రద్ధ తీసుకుని, స్టాల్‌ను ఎంతో అద్భుతంగా,విభిన్న రంగులు అద్ది అందంగా ముస్తాబు చేస్తున్నారు. అందమైన నాణ్యమైన రంగులతో ఈ స్టాల్‌ను సంస్థ యాజమాన్యం వారు ఎంతో శ్రద్ధ తీసుకుని,తమవంతు కృషి చేస్తున్నారు.



## భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టి.ఎన్.జి.ఒ. హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్‌కుమార్‌తోకల్సి భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ మరణంవల్ల దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోయిందని,భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందంటే దానికి కారణం స్వర్గీయ మన్మోహన్‌సింగ్‌గారు తొంబైవ దశకంలో వేసిన పునాదులని, అనుక్షణం దేశకోసం పరితపించిన గొప్ప దేశభక్తుడని ఆయన అన్నారు. మన్మోహన్‌సింగ్‌లాంటి మహా మేధావి మరణం దేశానికి తీరనిలోటని,ఆయన స్థానాన్ని భర్తీ చేయడం ఏవరివల్లకాదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్,సభ్యులు ఖాలీద్,వైదిక్,శ్రీధర్‌నాయుడు,ముఖీమ్ ఖురేషి, కేంద్ర సంఘం తరపున బి. శంకర్,ఏం.ఏ.రహీం,ఈ.ఎన్.టి. యూనిట్ అధ్యక్షులు రాజు,శ్రీకృష్ణ, అయోధ్య ,వరప్రసాద్,మహేందర్,సుఖేష్,నజీర్,పిఆర్.ఓ. మహ్మద్ జహం గీర్,ఏ.పి. ఆర్.ఓ. మహ్మద్ వహీద్,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింతగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గాజుల సుజాత పత్తి కుంట చెరువు వద్ద దోబీ ఘాట్ నిర్మాణము, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ లో ప్రహరీ గోడ, బోర్ వెల్ వసతి, ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణము, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు వంటి వసతులను కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృఎద్ధి పరిచామని అన్నారు. క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సాబెర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సుక్యాఎతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, స్థానిక బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్‌లో ప్రారంభనికి నోచుకోని ప్రభుత్వ ఆసుపత్రి

**మొదటి పేజి తరువాయి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపిట వేస్తుందని చెబుతు న్న పెద్దలు ఇలాంటి ఆసుపత్రుల విషయం లో ఏమి చెవుతారని నిలదీశారు. ఈరోజే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో మాట్లాడి దీనిని వెంటనే ప్రారంభోత్సవం చేసే ఏర్పాటు చేస్తాను. స్టాఫ్ ను సంపూర్ణంగా నియమించి, వైద్య పరికరాలు తెప్పించి, పేద ప్రజానీకానికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని అన్నారు.కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ నాయకులు వి. కె. మహేష్ ముదిరాజ్, చింతల మాణిక్య రెడ్డి, ఇతరనాయకులు, మహిళా ప్రతినిధులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పీజేఆర్‌కి ఘన నివాళి

**మొదటి పేజి తరువాయి :** ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయ రెడ్డి ఆధ్వర్యం లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఖైరతాబాద్ చౌరస్తాలో గల పీజేఆర్ విగ్రహానికి టిపిసిసి అధ్యక్షులు, బి మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు బండి రమేష్, జగదీశ్వర్ గౌడ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పిజేఆర్ అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకులు నివాళి అర్పించారు.

## ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలి

**మొదటి పేజి తరువాయి :** హిల్ కౌంటింగ్ వాసులు రాత్రి వేళల్లో అక్రమ చెత్త డంపింగ్ తో దుర్గంధం వస్తుందని ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృాఎష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాత్ర వేళల్లో అక్రమంగా చెత్త డంపింగ్ చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సాబెర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూక్యాఎతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, హిల్ కౌంటీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వసతి గృహం ఏర్పాటు


**మొదటి పేజి తరువాయి :** వికలాంగులకోసం చేపడుతున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కమిటీ సభ్యులు పద్మశ్రీ సాయిబాబాగౌడ్ ప్రసంగిస్తూ జిల్లాలో ఆనేక స్వచ్ఛంధ సంస్థలు,వికలాంగుల సంక్షేమకోసం కృషి చేస్తున్నామన్నారు. ఎఫ్.ఈ.డి. ఫౌండర్ ప్రెసిడెంట్ గంగారం మాట్లాడుతూ అంధులకు బస్సుల్లో అన్ని విధాలుగా ప్రయాణానికి వీలుగా ఉండేవిధంగా తగిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు నాగభూషణం,కొల్లి నాగేశ్వర్‌రావు,శాంతి వెంకట్‌లుకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు,జిల్లా స్థాయి అధికారులు కోటాజీ,జిహెచ్ఎంసి యు.సి.డి. జాయింట్ కమీషనర్,ఆర్.అండ్ బి.,ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జీఎం రేవంత్‌కు సిల్వర్ మెడల్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఛీఫ్ మినిస్టర్ కప్‌లో భాగంగా లాల్ బహదూర్ స్టేడియంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ తెలంగాణ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో, సికింద్రాబాద్, సీతాఫలమండి కి చెందిన జి. యం. రేవంత్ 67 కిలోల విభాగంలోస్నాచ్ 90 కేజీలు, క్లీన్ అండ్ జర్క్, 110 కిలోలు, ఎత్తి రెండవ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, కోచ్ శివ కుమార్, కోచ్ శ్రవణ్, కోచ్ రాజు, కోచ్ హేమలత, మహేందర్‌లు రేవంత్‌ను అభినందించారు.

# అర్యభట గణిత ఛాలెంజ్‌లో మెరిసిన మంథన్ స్కూల్ విద్యార్థి ఆరవ్



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెల్లాపూర్ లోని మంథన్ స్కూల్ విద్యార్థి ఆరవ్ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అర్యభట గణిత ఛాలెంజ్ 2024లో తన ప్రతిభను చాటాడు. పదో తరగతిలో చదువుతున్న ఆరవ్ ఈ పోటీలో మొదటి, రెండో దశలను విజయవంతంగా పూర్తి చేసి, సీబీఎస్ఈ విజయవాడ రీజియన్ నుంచి టాప్ 100 మంది విద్యార్థుల జాబితాలో చోటు సంపా దించాడు. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో గణిత నైపుణ్యాలను, విమర్శనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలో 5,050 పాఠశాలల నుంచి 5,50,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో కేవలం 8,590 మంది మాత్రమే రెండో దశకు అర్హత సాధించారు. చివరగా, సీబీఎస్ఈ 18 రీజియన్ల నుంచి 100 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఆర్యభట గణిత ఛాలెంజ్ 2024లో ఆరవ్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి మెరిట్ సర్టిఫికెట్ అందుకోవడం ద్వారా మంథన్ స్కూల్‌కు గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆరవ్ మాట్లాడుతూ, తన విజయానికి పాఠశాల టీచర్లు, ప్రిన్సిపాల్, స్నేహితుల సహకారం ప్రధాన కారకమని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కపిల్ సార్ తనకు విజయానికి కావాల్సిన స్ఫూర్తి, మార్గదర్శకత్వం అందించారని ఆరవ్ అభిప్రాయపడ్డాడు. మంథన్ స్కూల్ మ్యాథ్స్ టీచర్ ప్రియాంకా సేన్ మాట్లాడుతూ, "ఇలాంటి పోటీలు విద్యార్థుల గణితంపై నమ్మకాన్ని పెంచుతాయి. వీటితో సమస్య పరిష్కార నైపుణ్యాలు, విమర్శాత్మక ఆలోచన కూడా మెరుగవుతుంది," అని చెప్పారు. ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ, "ఆర్వ్ విజయం మంథన్ స్కూల్ సిద్ధాంతాలను ప్రతిబింబిస్తుంది. విద్యార్థులను వారి ఆసక్తులకు అనుగుణంగా ప్రోత్సహించడంలో మా పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుంది," అని వెల్లడించారు.

# తెలంగాణ భక్తుల పట్ల టిటిడి బోర్డు నిర్ణయం హర్షనీయం ...

**గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల కొండ పైన తెలంగాణ భక్తులకు కలుగుతున్న అసౌకర్యాలు, స్వామి వారి దర్శనం పట్ల టిటిడి బోర్డు ప్రకటించిన నిర్ణయం హర్షనీయమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఈ పేరుకు శని వారం ఆయన రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ కొండపైన తెలంగాణ భక్తుల కు కలుగుతున్న ఇబ్బందులను మీడియా ద్వార టిటిడి బోర్డు దృష్టికి తెచ్చేందుకు చేసిన ప్రయత్నం తెలిసిందే అన్నారు. దీనిపై టీటీడీ బోర్డు తీవ్రంగా స్పందించి మాజీ మంత్రిపై చర్యలకు ఉపక్రమిస్తామని చేసిన ప్రకటన ఇరు రాష్ట్రాలలో పెద్ద దుమారాన్ని కలిగించిందని చెప్పారు. టీటీడీ నిర్ణయం పై తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రజాస్వామిక సంఘాలు, రాజకీయ పార్టీలు తమ నిరసనలను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తం చేశారని అన్నారు. ఈ అంశంలో స్పందించిన టిడిడి తెలంగాణ భక్తులకు ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు వారనికి రెండు సార్లు దర్శనం కల్పిస్తామని బోర్డు నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగిన పరిణామమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. దీనిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబుతో మాట్లాడి సమస్య కు పరిష్కారం చూపినందుకు గౌడ ఐక్య సాధన సమితి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు.

# మహిళా దక్షత సమితి విద్యా సంస్థల్లో ప్రేక్షకులకు ఉత్తేజం

- "విజయం కోసం ప్రేరణ పొందండి" మోటివేషనల్ సెమినార్
- ఓటమిని విలువైన పాఠంగా చూడాలి
- కిమ్స్ ఆస్పత్రి కార్డియాలజిస్టు డాక్టర్ జీవాని





హైదరాబాద్,మేజర్ న్యూస్ : మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు హైదరాబాద్ చందానగర్ లోని గంగారాంలోని తమ ప్రాంగణంలో "విజయం కోసం ప్రేరణ పొందండి" పేరుతో ఒక మోటివేషనల్ సెమినార్ నిర్వహించాయి. ఉదయం జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు, సిబ్బందిలో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసేలా ప్రేరేపించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి విద్యారంగానికి చెందిన అనేక మంది ఆసక్తిగా హాజరయ్యారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా కిమ్స్ ఆసుపత్రి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జీవాని, గౌరవ అతిథులుగా అసెంట్ కన్సల్టింగ్ అబ్రాడ్ స్టడీస్ ఫౌండర్ పూనం యార్లగడ్డ, సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ వి.ఎస్. గణేష్, పారిశ్రామికవేత్త, దాత సతీష్ కుమార్ సంఘీ హాజరయ్యారు. మహిళా దక్షత సమితి విద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఈ అతిథులకు సాదర స్వాగతం పలికారు. సదస్సు ప్రారంభానికి ముందు ప్రముఖులు కళాశాల ప్రాంగణాన్ని సందర్శించి, దాని సౌకర్యాలు, విజయాలను గురించి తెలుసుకున్నారు. ఉత్సవ దీపం వెలిగించడంతో కార్యక్రమం ప్రారంభమైంది,ఆ తర్వాత విద్యార్థులు స్ఫూర్తిదాయక ప్రార్థనా గీతం ఆలపించారు.

డాక్టర్ సరోజ్ బజాజ్ స్వాగతోపన్యాసం చేశారు. శ్రేష్టతను పెంపొందించడానికి, విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాన్ని అందుకునేలా వారికి సాధికారత కల్పించడానికి సంస్థ అంకితభావాన్ని ఆమె ప్రస్తావించారు. సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నందుకు ప్రముఖులను సత్కరించారు.

వైద్యనిపుణుడిగా తన అసాధారణ ప్రయాణంతో సభికులను మంత్రముగ్ధులను చేసిన డాక్టర్ జీవాని ఇచ్చిన స్ఫూర్తిదాయక ఉపన్యాసం ఈ సెమినార్‌కే హైలైట్‌గా నిలిచింది. లక్ష్యనిర్మాణం, కచ్చితమైన ప్రణాళిక, అన్ని రకాల శ్రమను గౌరవించడం, అలుపెరగని కృషి లాంటి ప్రధాన అంశాల ఆధారంగా ఆయన ప్రసంగం సాగింది. ఇవి విజయానికి అవసరమైన మూల స్తంభాలుగా ఆయన గుర్తించారు. జీవితంలోని సవాళ్లను అధిగమించడానికి స్పష్టమైన, సాధించదగిన లక్ష్యాలను నిర్దేశించుకోవడం చాలా ముఖ్యమని డాక్టర్ జీవాని నొక్కిచెప్పారు. అయితే సమర్థమైన ప్రణాళిక ఆ లక్ష్యాల వైపు స్థిరమైన పురోగతిని నిర్ధారిస్తుందని వివరించారు. ఎంత చిన్నదైనా అన్ని రకాల పనుల హుందాతనాన్ని, పట్టుదల, ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకునే సామర్థ్యంపై నిజమైన విజయం ఎలా నిర్మితమవుతుందో కూడా ఆయన చర్చించారు. థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి దిగ్గజాల నుంచి స్ఫూర్తి తీసుకోవాలన్న డాక్టర్ జీవాని...ఓటమిని ఓటమి గా కాకుండా స్థితిస్థాపకత, సృజనాత్మకతలో విలువైన పాఠంగా చూడాలని ప్రేక్షకులను కోరారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే అడ్డంకులన్నింటినీ విజయానికి మెట్లుగా చూడాలని ఆయన ప్రోత్సహించారు.

వృత్తిపరమైన ఇన్‌సైట్లను అందించడంతో పాటు.. శారీరక, మానసిక ఆరోగ్య ప్రాధాన్యాన్ని డాక్టర్ జీవాని నొక్కి చెప్పారు. దీర్ఘకాలిక విజయాన్ని సాధించడానికి సమతుల పోషకాహారం, క్రమం తప్పకుండా రోజూ వ్యాయామం, తగినంత నిద్ర లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.

# కళ్యాణ పరిమళం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు దేవదేవుడు కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ బీజేపి సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి, వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.. గీతా మూర్తి తో పాటు వారి భర్త భీమ్ సేన్ మూర్తి, కుమారుడు నూతన వరుడు సౌరబ్ మరియు కోడలు రోశిణితో పాటు వర్షిణి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.



# విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్..మెడల్స్ అందించిన లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి విజయ్ రంగ, సైకం రేణుక రెడ్డి




హైదరాబాద్, మేజర్ న్యూస్: సేంట్ జార్జ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కొత్తపేట జిల్లా 320–డి తరవున డిసెంబర్ ప్రపంచమాథమాటిక్స్ డే సందర్బంగా,శనివారం వ్యాస ఆటల పోటీలలో గెలుపొందిన ఉత్తమ ద్వితీయ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ బి విజయ్ రంగ, లయన్ సైకం రేణుక రెడ్డి జోన్ చైర్మన్, లయన్ మొహమ్మద్ ఇస్మాయిల్ పాఠశాల చైర్మన్ మొహమ్మద్ నయాజ్ పాల్గొని బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా లయన్ విజయ్ రంగ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవ లలో భాగంగా ప్రతి నెల జిల్లా గవర్నర్ లయన్ నగేష్ పంపటి ప్రోత్సాహముతో ఆరోగ్య శిభిరలు, మానసిక వ్యక్తిత్వ వికాస అవగాహనా కార్యక్రమాలు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టత్మాకముగా తీసుకున్న మాదాకా ద్రవ్యల గురించి చెడు అలవాట్ల నుండి యువతను స్కిల్ డెవలప్మెంట్ సదస్సులు తమవంతు కృాఏషి చేస్తామని చెప్పారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT,AT: HYDERABAD
O.S. 719 OF 2024
BETWEEN:
Gajula Venkata Bhavani and others ...Plaintiffs.
A N D
All concerned and others ...Defendants.
To All Concerned...
Take notice that the above-named Plaintiffs filed the above suit O.S.NO.719/2024, BeforeTHE HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABADto Declare Them as the only Legal Heirs of Late Bellamkonda Vijay kumar.For the said propertiesAll that Semi finished flat bearing No. 202 (Constructed upto pillars and roof level only) on Second Floor of "SUBHAM RESIDENCY" admeasuring 1000 Sq., ft., (including common area) along with an undivided share of the land to an extent of 30 Sq., yds or 25.08 Sq., mtrs., out of total area of 846 Sq., yds., or 707.76 Sq., mtrs., in premises bearing Municipal Nos. 12-2-823/B/57 and 12-2-828/A/38 on Plot Nos. 29 & 38 situated at Gudimalkapur Village, Hyderabad, T.S. LAND FLAT North : 40'-00" Wide Road North : Flat No. 201.South : House on Plot No. 37& South : Flat No. 203 30'-00" Wide Road. East : Neighbor's House. East : Corridor West : Neighbor's House West : Open to Sky. All that Plot bearing No. 34 in Sy. No. 61 & 62 admeasuring 210 Sq., yds., or 175.5 Sq.,mtrs., situated at Kismathpur Village & G.P, Rajendranagar Mandal, R.R District- T.S. Bounded by: North : Plot No. 33 South :Plot No. 35
East : 25'-00" Wide Road West : Plot No. 57.
Those who have any objection can appear and contest the matter before the court on 17-02-2024.
//BY ORDER OF THE COURT//
Smt. R. DEEPA, ADVOCATE.
Plot No. 245/A, H. No. 10-2-369, Afzal Mansion, 1st Floor, Street No. 3, Ashwini Colony, West Marredpally, Sec-bad-500026.
Cell: 7893796385, Counsel for the Plaintiff

## పేదలను ముంచిన బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు

# మంద ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

● సొంత పార్టీ కార్యకర్తల నుంచి కోట్లాది రూపాయల వసూళ్లు ● స్వచ్ఛంద సంస్థ ముసుగులో తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులు ● మంద ప్రభాకర్, మాల్యవి కరుణోదయ సొసైటీ యాజమాని కొండ కృష్ణమ్మలపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ బి.ఎస్.పి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించిన బాధితులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్వచ్ఛంద సంస్థ ముసుగులో బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ పేద ప్రజలను, సొంత పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్నారని పలువురు బాధితులు ఆరోపించారు. గ్రామాలలో ఇళ్లు కట్టిస్తానని, నాబార్డు నుంచి వివిధ పథకాల సబ్సిడీ తోపాటు డైరీ, వ్యవసాయ, చేపల పెంపకం వంటి రుణాలు ఇప్పిస్తానని, మార్జిన్ మనీ, ఖర్చుల పేరుతో కోట్లాది రూపాయలను వసూలు చేసి మోసం చేసిన మంద ప్రభాకర్, మాల్యవి కరుణోదయ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు కొండ కృష్ణమ్మలపై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డబ్బులు ఇచ్చి మోసపోయిన వందలాది బాధితులు శనివారం హైదరాబాద్ లక్డికపుల్ లోని బి.ఎస్.పి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. బి.ఎస్.పి కార్యాలయం ముందు బైఠాయించి మంద ప్రభాకర్, కొండ కృష్ణమ్మలపై చర్యలు తీసుకోవాలి, తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాను చేసారు. ఈ సందర్భంగా బాధితులు పల్లేటీ రవీందర్, గుర్రాల నాగయ్య, ముడిగి భిక్షపతి, నాతూరామ్, గ్యార జంగయ్య, పూదరి నరసింహ, జిల్లా రవి, వంగ కృష్ణయ్య, అజ్జాలవురం శ్రీనివాస్ తదితరులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, పేద ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు కోట్లాది రూపాయలను మంద ప్రభాకర్, కొండ కృష్ణమ్మ కలిసి వసూలు చేశారని తెలిపారు. రుణాలు ఇప్పించాలని లేదా డబ్బులు తిరిగి ఇవ్వాలని బాధితులు కోరారు. ఆయన ఒక స్వచ్ఛంద సంస్థతో సంబంధం పెట్టుకుని మునుగోడు నియోజకవర్గంలో తన ద్వారా రూ. 42 లక్షలను పేద ప్రజలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి తీసుకున్నారని పల్లేటీ రవీందర్ తెలిపారు. రెండేళ్లు దాటడంతో, తమ డబ్బులు ఎప్పుడు ఇస్తావని గట్టిగా అడిగానన్నారు. ఏమనుకుంటున్నావు. నువ్వు ఒక రాష్ట్ర అధ్యక్షుడుతో మాట్లాడుతున్నావ్ జాగ్రత్త, నీకు భవిష్యత్తు లేకుండా చేస్తా.. నిన్ను ఖతం చేస్తా అని తనను బెదిరించారని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంద ప్రభాకర్ వల్ల తనకు ప్రాణహాని ఉందని, బి.ఎస్.పి జాతీయ నాయకత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి నిరుపేద బహుజనులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మంద ప్రభాకర్ లాంటి దుర్మార్గులు బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉండడం, పార్టీని నడిపించడం వల్ల పేద ప్రజలకు హాని జరుగుతుందని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని వారు కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు తగిన న్యాయం చేసి, డబ్బులు ఇచ్చించాలని వారు విజ్ఞప్తి చేసారు.

## తెలంగాణా బీసీ మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పెద్ద సన్యాసిరావు యాదవ్ ఎన్నిక




నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా తెలంగాణా బీసీ మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిని శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు హాజరవగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు చేతుల మీదుగా పెద్ద సన్యాసిరావు యాదవ్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సన్యాసిరావు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పూర్తి విశ్వాసంతో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు తన వంతు సేవ చేస్తానని తెలిపారు. బీసీ మహాసభ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవిఎం శ్రీధర్ వర్మ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి చల్లా భరత్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు కూతలి వేణుగోపాల్, జిల్లా ప్రచార ఇంచార్జి క్యాత్రమోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్‌కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేతల ఘన నివాళి






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి వర్ధంతిని హఫీజ్ పెట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా హఫీస్ పెట్ కూడలిలో ఉన్న పీజేఆర్ విగ్రహానికి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరవున ఆయన సేవలను నేతలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు టీ.కృష్ణ,టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి,ఊరిటీ వెంకట్ రావు,శేఖర్ ముదిరాజ్,కట్ల శేఖర్ రెడ్డి,గఫర్,నర్సింహ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,కాటికే రాజు,సౌందర్య రాజన్,దర్శన్, మాదా పూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాస్ ,సంగారెడ్డి,రాజు ముదిరాజ్, చిన్న,మురళి, ప్రవీణ్,సుధాకర్,కృష్ణ,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్ గౌడ్,రామచందర్ గౌడ్,కార్తీక్ గౌడ్,లక్ష్మణ్,రూబిన్, మహేష్,గోపాల్ గౌడ్, యాద య్య,వెంకట్ రెడ్డి,కంది చిన్న,ప్రవీణ్, రాజు, బుజేం దర్, కన్నా, ఇస్మాయిల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు సాయి కిషోర్, నందు, సురేష్, నవీన్,స త్యరాజ్, అశోక్,నర్సింహ, వినోద్, సింహాచలం, శ్రీనివాస్ ముదిరాజ,కృష్ణ రెడ్డి ,శశిధర్, శేఖర్, ప్రదీప్,చారి,సాయి,శంకర్ గౌడ్, జావీద్, భరత్ మహిళలు పార్వతి,ఎం. జయ,స్వాతి రెడ్డి,విజయ లక్ష్మి, శాంత,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# దుప్పట్లు పంపిణీ



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాత అమెరికాకు చెందిన జమ్మల మడక సుబ్ర హ్మణ్య స్వరాజ్ అన్నారు. వారి అబ్బాయి చిరంజీవి సౌర్య పుట్టినరోజు సందర్భంగా యాదమ్మ నగర్ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో ఉంటున్న పేదలకు రూ 6,000 ఖరీదు చేసే 20 షోలాపూ ర్ దుప్పట్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. ప్రతి ఇంట్లో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు గుర్తుగా అనాథ పిల్లలకి, వృద్ధాశ్రమాలకి ఏదో ఒక ప్రాంతంలో వారి సహాయ సహాయ సహకారా లు అందిచడం వలన బలమైన, సంతోషకర మైన, ఆరోగ్య ప్రదమైన సమాజం ఏర్పడు తుందన్నారు. ఆ ఏరియా ఇన్ ఛార్జ్ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహక రించిన ప్రతి ఒక్కరికి డాక్టర్ కామేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జి.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ‘పుస్తకాభిరుచి అవసరం’

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః పుస్తకం వైభవం గూర్చి రచయితల అభిప్రాయాలు మీ కోసం... 1.కాంతిదీపం ःపుస్తకాలు జ్ఞానసంపదనిస్తాయి.బాలలకు పుస్తకపఠనంపై ఆసక్తిని పెంచాలి.పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకున్నప్పుడు నాకు జ్ఞానపుష్పాన్ని కౌగిలించుకున్నట్లు ఉంటుంది. వెలుతురునింపే కాంతి దీపం,పరిమళభరిత పుష్పం పుస్తకం-డా.పెరుగు రామకృష్ణ2.పుస్తకాలు చదవాలి ःనిరంతరం జ్ఞానాన్ని ఇచ్చేవి పుస్తకాలే.యువతకు పుస్తకాలు ఎంతో ప్రయోజనాన్ని అందిస్తాయి.పుస్తకం మన వారసత్వ సంపద.పుస్తకాలు చదవాలి.వ్యాప్తి చెందాలి-ఇంద్రావత్‌రాహుల్, నిజాంకాలేజీ, కవి3.మనోనేత్రం ःలోకాన్ని సాక్ష్యంతో సహా మనముందు నిలిపేది పుస్తకం.పుస్తకం మనోనేత్రాన్ని తెరిపిస్తుంది. పరిణితి కలిగిస్తుంది.పుస్తకపఠనం నాకు ఎంతో ఇష్టం.పుస్తక ప్రదర్శనలో పుస్తకాలు తప్పకా కొనుక్కోవడం జరుగుతుంది.-మోహనక్రిష్ణ యాంకర్,యాక్టర్4.పుస్తకంःమస్తకం పుస్తకానికి జన్మనిస్తుంది.పుస్తకం మస్తకానికి జాగృతినిస్తుంది.అక్షరాన్ని స్పర్శించు అవనని దర్శించు-గంటా మనోహర్‌రెడ్డి,కవి

## సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్ సి.వి రామన్ అంతర్జాతీయ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సుచిరిండియా ఆధ్వర్యంలో ప్రతిష్టా త్మకమైన సర్ సివి రామన్ ఒలంపి యాడ్ పేరుతో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు గల విద్యార్థు లకు పరీక్ష నిర్వహించింది. భారత్ లోని దాదావు 560 కేంద్రాల నుంచి 75వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు యంగ్ జీనియస్ అవార్డులను ఫిబ్రవరి 16న నాంపల్లిలోని లలిత కళా తోరనంలో అందించనున్నట్లు సుచిరిండియా సంస్థ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు వారిని సిద్ధం చేసే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సుచిరిండియా ఫౌండేషన్ సర్ సి.వి రామన్ ఒలింపియాడ్ పరీక్షలను గత 30 ఏళ్లుగా ప్రతి ఏటా నిర్వహిస్తోందన్నారు. శనివారం రోజున సర్ సి.వి రామన్ ఒలింపియాడ్ పరీక్షను దేశవ్యాప్తంగా 560 కేంద్రాల్లో నిర్వహించింది. ఈ పరీక్షకు 75వేలకు పైగా విద్యార్థులు హాజరై, తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి గోల్డ్ మెడల్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలు, సర్టిఫికేట్లు అందిస్తామన్నారు. సుచిరిండియా ఫౌండేషన్ తరవున నిర్వహించిన సర్ సి.వి రామన్ ఒలింపియాడ్ పరీక్షకు హైజరైన విద్యార్థులందరికీ, పరీక్షకు విద్యార్థులను తీసుకొచ్చిన విద్యా సంస్థలకు ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ వై. కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ర్యాంకు సాధించి, గోల్డ్ మెడల్స్ పొందే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తరాఖండ్‌లో జరగనున్న జాతీయస్థాయి ఫెన్సింగ్ అట కొరకు క్రీడాకారుల ఎంపిక




హైదరాబాద్ మేజర్ న్యూస్: జాతీయస్థాయిలో ఉత్తరాఖండ్ లో జరగనున్న 19వ కెడిట్ అండర్ 17 ఫెన్సింగ్ ఆట సెలక్షన్ ట్రయల్స్ మాదాపూర్ లోని డెక్కన్ ఫెన్సింగ్ క్లబ్ జరిగాయి ఈ పోటీ కోసం రాష్ట్రము వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొని సెలక్షన్ కోసం పోటీపడ్డారు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు, డెక్కన్ ఫెన్సింగ్ క్లబ్ సీఈవో స్వాతి వర్ధన్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ ప్రవీణ్, సెలక్షన్ కమిటీ మెంబర్ డాక్టర్ ఎల్. సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఉత్తరాఖండ్ లో జరగనున్న పోటీకి ఎన్నికైన క్రీడాకారులు బాలికలలో ఫెయిల్ ఆటలో వాత్సల్య, హేమ, వైష్ణవి, నందిని, ఇప్పి ఆటలో శ్రీ వెన్నెల, త్రివేణి, భువనేశ్వరి, అదిబా, సైబర్ ఆటలో హరిస్మిత, సాయి శరణ్య, అంజలి, శివాని, బాలురులో సైబర్ ఆటలో ప్రకాష్, పార్థసారథి, హర్షవర్ధన్, వివేక్, ఫెయిల్ ఆటలో నిఖిలేష్, అక్షయ్, నితీష్, గణేష్ మర్, ఇప్పి ఆటలో సంజయ్, వర్షిత్, ఎన్ ఎస్ కృాఎష్ణ, సాయి వేదిక్ గెలుపొంది జనవరి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగనున్న జాతీయస్థాయి 19వ కెడిట్ అండర్ 17ఫెన్సింగ్ ఆట ఆడటానికి తెలంగాణ నుండి అర్హత సాధించారు







## డాక్టర్ పి. మహేందర్‌రెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: ప్రముఖ వైద్యుడు డాక్టర్ పన్యాల మహేందర్‌రెడ్డిని ఐఎంఏ జీవితసాఫ్యల పురస్కారం వరించింది. నగరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ సదస్సులో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డాక్టర్ మహేందర్‌రెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేశారు. జీవిత సాఫల్య పురస్కారం అందుకన్న అనంతరం డాక్టర్ మహేందర్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంతో పాటు ఐఎంఏకు అందించిన సేవలకు ఈ పురస్కారం అందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. తనకు జీవితసాఫల్య పురస్కారం దక్కడం ఆనందంగా ఉందని ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఐఎంఏకు సెక్రటరీగా, అధ్యక్షుడిగా పని చేయడంతో పాటు వైద్యం రంగంలో ఎదురైన ఎన్నో సవాళ్ళను జాతీయ స్థాయిలో తాను పోరాడి సాధించినట్లు తెలిపారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం జాతీయ స్థాయిలోనే నేతల వరకు తీసుకెళ్ళి పరిష్కరించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రై వేట్ సెక్టార్ హాస్పిటల్స్, వైద్యులు, నర్సింగ్ హెూమ్‌ల సమస్యలు పరిష్కరించేందుకు ఓ వేదికను సైతం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన వెల్లడించారు.

## పిజిఆర్‌కు ఘన నివాళి

అల్లాపూర్, మేజర్ న్యూస్ :బోరబండ డివిజన్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పవనం శివ శంకర్ మాల ( బొట్టు శివ) ఆధ్వర్యంలో ఎస్ ఆర్ టి నగర్ లో ఉన్న స్వర్గీయ పి జనార్ధన్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మణమూర్తి, రాజు, తులసి రామ్, నారాయణ, నరసింహ, శంకర్, అబ్బాస్, సావిత్రి, పద్మ, గఫూర్, పాల్గొన్నారు.



## రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డ్స్, ఉద్యోగ పతి అవార్డుల ప్రధానం

**సారస్వత పరిషత్ లో ఘనంగా రతన్ టాటా 86వ జయంతి ఉత్సవాలు**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రతన్ టాటా తన జీవితంలో పారిశ్రామిక విజయానికే పరిమితం కాకుండా సమాజం, దేశ సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని ఉస్మానియా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో రతన్ టాటా 86వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి జాతీయ పురస్కారాలను, కేంద్ర ప్రభుత్వం టాటా సేవలను గుర్తించి సన్మానించి ప్రధానం చేశారని అన్నారు. ఆరోగ్యం విద్య, గ్రామీణాభివృద్ధి , సాంఘిక సంక్షేమం కొరకు తొమ్మిది వేల కోట్లకు పైగా విరాళాలు అందించారని వివరించారు. తెలంగాణ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ .. రతన్ టాటా తన జీవితంలో సేవల ద్వారా ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు .తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా కౌన్సిల్ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ, ప్రోగ్రాం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవితేజ, కుమారి మేఘన ,సబవత్ మీనాక్షి, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ



పారిశ్రామికవేత్తలు మరియు బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్లు ,బిజినెస్ మేనేజర్ మేనేజ్మెంట్లో సేవలందిస్తున్న ప్రొఫెసర్ వై జహంగీర్ ,ప్రొఫెసర్, హెచ్ ఓ డి బిజినెస్ మేనేజ్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీ, ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ . సి .భాస్కర్ రెడ్డి ,సరోజిని నాయుడు వనిత మహా విద్యాలయ బిజినెస్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీణపాణి, సిఐఎస్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మార్కిలి జయరాజ్, రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి మహిళా పీజీ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ రేణుక సాగరులకు రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు 2024, ప్రఖ్యాత ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఎస్ డి ఎస్ ఎం సి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ బండారి దయానంద్ యాదవ్ కు ఉద్యోగ పతి అవార్డుతో శాలువా, జ్ఞాపిక ,పూలమాలతో ముఖ్య అతిథి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎంబీఏ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ మరియు జ్ఞాపికలను అందజేశారు. అంతర్జాతీయ ఇంద్రజాలికుడు డాక్టర్ బి ఎల్ ఎన్ రాజు మ్యాజిక్ షో ఆహుతులను అలరించింది.

## సంజయ్ గాంధీనగర్‌లో...బియ్యం, బ్లాంకెట్స్,దుస్తులు పంపిణీ




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధి లోని సంజయ్ గాంధీనగర్ లో శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో లెప్రసీ బాధిత కుటుంబాల కు బియ్యం బ్యాగ్, బ్లాంకెట్స్,దుస్తులను పంపిణి చేశారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్ సహ?కారంతో, స్లాప్-టిస్ రాష్ట్ర అధ్యక్షుడు యం రమేష్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ హాజరై 100 మంది లెప్రసీ బాధితులకు వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉమేష్ సింగ్, కిషోర్, బాలయ్య,వెంకటయ్య,చంద్రయ్య,వీరయ్య,అబ్దుల్ మజీద్, మధు,రఘు తదితరులు పాల్గొన్నారు.

# జనవాసాల మధ్య గేదెల షెడ్లు

- దుర్వాసనతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం
- అనుమతులు లేకున్నా యదేచ్ఛగా షెడ్ల నిర్మాణం
- షెడ్ల ను వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ ఏసిపి కి కాలనీవాసుల వినతి పత్రం
- ప్రజా ప్రభుత్వం లో ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : జనవాసాల మధ్య వ్యాపార కార్యకలాపాలకు ఎటువంటి అనుమతులు లేకున్నా యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగించు కుంటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నా పట్టించుకోని అధికారుల తీరు పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పాల వ్యాపారానికి గేదెలను ఉంచేందుకు నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని లింగోజిగూడ ఓల్డ్ విలేజ్ మరియు మణిపూరి కాలనీ వాసులు ఎల్బీనగర్ టౌన్ ప్లానింగ్ ఏసీపి ప్రతాప్ కి వినతి పత్రం అందజేశారు. కాలనీలో ఇప్పటికే డ్రైనేజీ ప్రాబ్లం తో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసులు పేర్కొన్నారు. గేదెలను జనవాసాల మధ్య ఉంచడం వల్ల డ్రైనేజీ ప్రాబ్లం మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఇప్పటికే సీజన్ వ్యాధుల పట్ల తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు పాల వ్యాపారుల తీరుతో ఇక నేరుగా రోగాలను కొని తెచ్చుకునే పరిస్థితి నెలకొంటుందని వాపోయారు. గేదెల వల్ల దుర్వాసన తో పాటు దోమల బెడద ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. కాలనీవాసులు అభ్యర్థుల మేరకు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా అట్టి నిర్మాణాలను తొలగించాలని వినతి పత్రంలో వారు కోరారు. అట్టి షెడ్ల నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించినట్లు తెలిపారు. కాలనీవాసుల భద్రత మేరకు కాలనీలో ఎటువంటి ఇబ్బందికర వ్యాపార కార్యకలాపాలకు చోటు ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఇప్పటికే డిసెంబర్ 15న ఫిర్యాదు చేసిన అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెంటయ్య, ఆనంద్ రాజ్, దుర్గమ్మ, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర్జాతీయ రైస్ 2024 సదస్సు

- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన వివిధ దేశాల ప్రతినిధులు
- కృత్రిమ మేధస్సు పై విస్తృతంగా సాగిన చర్చలు
- పరిశోధనలకు ప్రాధాన్యతలు పెంచాలని ప్రముఖుల తీర్మానం
- ఉత్తమ పరిశోధనా పత్రాలకు బహుమతుల అందజేత
- సదస్సు నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేసిన ప్రముఖులు
- మహిళా విద్యార్థుల మేధో శక్తికి అంతర్జాతీయ గుర్తింపు తెస్తున్న కళాశాల, అంటూ కితాబు







హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన 9వ అంతర్జాతీయ రీసెర్చ్ ఇంటిలిజెంట్ కంప్యూటింగ్ ఇన్ ఇంజినీరింగ్' (రైస్ – 2024) సదస్సు శనివారం ముగిసింది. అబిడ్స్, చాపల్ రోడ్డు లోని కళాశాలలో జరిగిన ఈ రెండు రోజుల సదస్సు ను మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ మరియు యూనివర్సిటీ ఆఫ్ డాన్ బాస్కో ఎల్ సాల్వడార్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సదస్సు కు డాక్టర్ విజయేందర్ కుమార్ సోలంకి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ (సెక్రటరీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్) , గౌరవ అతిథిగా ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ (ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉస్మానియా యూనివర్సిటీ) హాజరయ్యారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ ... ఇంజనీరింగ్ విద్య సామాజిక ప్రగతికి ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉందని చెప్పారు. కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మొదలగు విభాగాలలో కృత్రిమ మేధ నేడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా కృత్రిమ మేధను అభివృద్ధి చేయడానికి అన్ని రంగాలలోనూ చర్యలను తీసుకుంటుందన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత మరియు అకాడమిక్ సామాజిక బాధ్యత విభాగాలను ఏర్పాటు చేసి పరిశోధనలను ప్రోత్సహించాలని పరిశోధకులను కోరారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ మాట్లాడుతూ ... పరిశోధనలలో నాణ్యతకు పెద్దపీటవేయాలని హాజరైన రీసర్చ్ స్కాలర్లను ఉద్దేశించి చెప్పారు. ఇంజనీరింగ్ లో పరిశోధనలను కళాశాలలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తు అంతా కూడా కృత్రిమ మేదపై ఆధారపడి ఉంటుందని మరియు నేటి నుంచే పరిశోధనలను కృత్రిమ మేధతో అనుసంధానించేలా బోధన ఉండాలని సూచించారు. బహుళ విభాగాలలో జ్ఞానాన్ని సంపాదించినప్పుడు మాత్రమే నూతనమైన ఆవిష్కరణలను చేయగలమని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు సూచించారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు లో ప ఉత్తమమైన పరిశోధనా పత్రాలకు అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కే కృష్ణారావు, డైరెక్టర్ లు టి రాకేష్ రెడ్డి ,ఆర్ ప్రదీప్ రెడ్డి , ప్రిన్సిపాల్ డా.. సత్య ప్రసాద్ లంక, వైస్ ప్రిన్సిపాల్ డా. బివి రమణమూర్తి, అకడమిక్స్ డీన్ డా. ఎ.వినయ్ బాబు, డైరెక్టర్ డాక్టర్ వి.అనురాధ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎ .రమేష్ , కన్వీనింగ్ టీమ్ డా. ఎం. స్వప్న, డా. శివాని యాదవ్, డా. జి. కార్తిక్, వందలాది విద్యార్థులు, పరిశోధకులు , ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# హిందూ ఆలయాలపై దోపిడీ నివేదికలు బహిర్గతం చేయండి



సోమాజిగూడ న్యూస్: ప్రభుత్వాల ఆధ్వర్యం లో హిందూ ఆలయాలు ఎలా దోపిడీ కి గురి అవుతున్నయొనని తెలుసుకునేందుకు గాను గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఏ. వెంకట్రామిరెడ్డి కమీషన్ రిపోర్టు లో ప్రతి అంశం పై అన్ని వివరాలు వున్నాయని కానీ ప్రభుత్వం మాత్రం ఈ రిపోర్టు ను ప్రజల ముందు కు రానీయకుండా తొక్కి పెడుతున్నాయని ప్రజలకు నిజాలు తెలిసేందుకు గాని రిపోర్టు ను బహిర్గతం చేయాలని విశ్వ హిందూ పరిషత్ నేతలు – రాష్ట్ర అధ్యక్షులు, బి. నర్సింహ్మమూర్తి, జాతీయ అధికార ప్రతినిధి, డా.రావినూతల శశిధర్ డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రభుత్వం దేవాలయ భూములపై సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనపై విశ్వ హిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సోలార్ ప్లాంట్ల ముసుగులో దేవాలయ భూములను ఆక్రమించాలనే కుట్రలను వి. హెచ్ .పి ఖండించింది. ఈ మేరకు దేవాలయ భూములపై జరిగే దుర్వినియోగానికి తెరలేపిన ప్రభుత్వాన్ని వెంటనే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సంస్థ డిమాండ్ చేసింది.దేవాలయ భూములపై ప్రభుత్వ అక్రమాలపై ఆగ్రహం... వి.హెచ్.పి ప్రతినిధులు ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, దేవాలయ భూములకు ప్రభుత్వం యజమాని కాదని, కేవలం సంరక్షకురాలిగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే, ఇప్పటివరకు ప్రభుత్వం పలు మార్లు దేవాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించడం, మున్సిపల్ అవసరాల కోసం స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడిందని ఆరోపించారు.దేవాలయాల భూముల పరిస్థితి దయనీయమైందని ఆరోపణ తెలంగాణాలో నమోదైన 9608 దేవాలయాలకు సంబంధించి 2.5 లక్షల ఎకరాల భూమి ఉండగా, వాటిలో చాలా భూములు ఆక్రమణలకు గురైనట్లు వి.హెచ్.పి పేర్కొంది. హైదరాబాద్ నగరంలోని మహాత్మాగాంధీ బస్ స్టేషన్, బంజారాహిల్స్ దేవాలయ భూములు, భద్రాచలంలో 917 ఎకరాల భూమి వంటి అనేక ప్రాంతాల్లో దేవాలయాల ఆస్తులు దుర్వినియోగానికి గురవుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. **ప్రభుత్వంపై కీలక ఆరోపణలు ..** 1. దేవాలయాల భూముల నుంచి లక్షలాది ఎకరాలను ఆక్రమించి ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 2. సెక్యులర్ ప్రభుత్వాలు దేవాలయ భూములపై పెత్తనం చెలాయిస్తున్నాయని, హిందూ సమాజానికి న్యాయం చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. 3. దేవాలయ భూముల రక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి అనేక ఉదాహరణలను వి.హెచ్.పి జాబితాను విడుదల చేసింది.వి.హెచ్.పి డిమాండ్లు 1. సోలార్ ప్లాంట్ల ప్రతిపాదన ఉపసంహరణ: దేవాలయ భూములపై సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2. శ్వేతపత్రం విడుదల: రాష్ట్రంలోని దేవాలయ భూములపై పూర్తి సమాచారం అందించాలని కోరారు. 3. కమీషన్ రిపోర్టు బహిర్గతం: జస్టిస్ ఏ. వెంకట్రామిరెడ్డి కమీషన్ రిపోర్టును ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. 4. ఆక్రమిత భూముల స్వాధీనం: అన్యాక్రాంతమైన భూములను వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 5. అన్యమత ప్రార్థనా స్థలాల తొలగింపు: దేవాలయ భూములపై ఏర్పాటు చేసిన చర్చిలు, మసీదులను తొలగించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే, ప్రదర్శనలు చేపట్టి దేవాలయాల రక్షణ కోసం ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఈ సమస్యపై హిందూ సమాజం సంఘటితంగా పోరాడాలని పిలువునిచ్చింది.

# రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ కోరారు. శనివారం ఆమె మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని అద్వానంగా మారాయని తెలిపారు. ఆయా కాలనీలలో నూతన రోడ్లు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని ఆమె కోరారు. దీనికి ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందిం చారని కార్పొరేటర్ తెలిపారు

# జనవరి 2న నాంపల్లి కళా వేదికలో మా తెలుగు తల్లి వార్షికోత్సవ మహోత్సవాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగువారి సాంస్కృతిక, సామాజిక, సేవా కార్యక్రమాలకు అంకితమైన మా తెలుగు తల్లి సంస్థ తన వార్షికోత్సవ మహోత్సవాలను జనవరి 2, 2025 గురువారం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి కళావేదిక ప్రాంగణంలో నిర్వహించనుందనీ సంస్థ అధ్యక్షులు కొమ్మ రాజు ఉమా మహేశ్వర రావు తెలిపారు

# మాజీ సీఎం పి. జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నివాళులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రి కీర్తిశేషులు పి. జనార్ధన్ రెడ్డి (పి.జె.ఆర్) 17వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఆయన నివాసంలో ఘనంగా నివాళులర్పించారు. పి.జె.ఆర్ తనయుడు పి. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పి.జె.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, జూబ్లీహిల్స్ కార్పోరేటర్ వెంకటేష్, మహేష్ యాదవ్, వి. ప్రవీణ్ కుమార్, సందీప్ యాదవ్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు. పి.జె.ఆర్ సామాజిక సేవలను, ప్రజల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.


# సమాచార హక్కు చట్టంపై అవగాహన





హయత్ నగర్, మేజర్ న్యూస్ః కొత్త ఏడాదిలో దేశం, రాష్ట్రంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. శనివారం ఆయన హయత్ నగర్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సెక్రటరీ జనగర్ విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ పి. ధర్మరాజుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మరో రెండు రోజుల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున గతంలోని అనుభవాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు కార్యాచరణలో కొన్ని ముఖ్య అంశాలను మీడియా మిత్రులకు మరియు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రేయోభిలాషులకు తెలియజేయాలని అనుకుంటున్నాను. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ స్థాయిలో 2023లో తన కార్యకలాపాలను విస్తరించిన సందర్భంగా సమాచార హక్కు చట్టంపై జాతీయస్థాయిలో ప్రజల్లో అవగాహన కలిగించేందుకు, కార్యక్రమాలను అన్ని రాష్ట్రాలలో సదస్సులు ర్యాలీలు నిర్వహించామన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా చేయడానికి ఎన్నో అవగాహన సదస్సులు, ర్యాలీలు, చర్చలు నిర్వహించామని చెప్పారు. ఎన్నికల్లో అక్రమాలను నిరోధించడానికి సి-విజిల్ యాప్ వినియోగం పెంచడం, పెద్ద ఎత్తున అవగాహన కల్గించడం, రాష్ట్ర దేశ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగేందుకు జరిపిన కృషిని తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గుర్తించి అభినందించడం మాలో ఉత్సాహాన్ని మరింత పెంచింది. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ ఉత్తమ సమాచార కార్యకర్త అవార్డు రావడం ఉత్సాహాన్ని నింపిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడిందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని గుర్తించి ఉభయ రాష్ట్రాల పుడమి రత్న అవార్డు అందజేయడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఇదే ఉత్సాహంతో నూతన సంవత్సరంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ఓటర్ల ను చైతన్యం చేసి , సరైన నిర్ణయం తీసుకునే విధంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో ఇటీవల జరిగిన ఆహార కల్తీ సంఘటనలు నాలో ఆందోళన కలిగించాయి. నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి వాటి నిర్వహణలో మరింత మెరుగుపడేలా పర్యవేక్షణ చేసి తగినట్లుగా మా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ గా కల్వాలా హరికృష్ణ ముదిరాజ్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో హయత్నగర్ ఎంపీవో మధుసూదనచారి, హయత్నగర్ ఎస్సై సైదులు గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మెట్టు మధు, పల్లె శివాజీగౌడ్, నాగార్జున, యాదగిరి, యాకపాషా, పండు రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డా.మామిడి హరిక్రిష్ణ 'ప్రపంచ కవిత' ఆవిష్కరణ








ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః డా.వేదవ్యాస ఐఏఎస్ ఆధ్యాత్మిక గ్రంథాల స్టాల్ ఉంది. వేదవ్యాస సాహిత్యం అందుబాటులో ఉంది బుక్‌ఫెయిర్‌లో.హిప్నో కమలాకర్,పద్మాకమలాకర్ వ్యక్తిత్వవికాస పుస్తకాలు,వారు ప్రచురించిన బాలసాహిత్యం ఓ ప్రత్యేక స్టాల్లో దొరుకుతున్నాయి.జ్ఞానపీఠ గ్రహీతలు విశ్వనాథ సత్యనారాయణ (ప్రత్యేక స్టాల్), డా.సి.నారాయణరెడ్డి, డా.రావూరి భరద్వాజ సాహిత్యం ప్రజాశక్తి, విశాలాంధ్ర స్టాల్లో లభ్యమవుతున్నాయి.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ స్వీయ సంపాదకత్వంలో స్వరాజ్యం పబ్లికేషన్స్ నుండి 40మంది ప్రపంచ కవుల కవిత్వాన్ని ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం చేసారు మామిడి హరిక్రిష్ణ. ఈపుస్తకం బుక్‌ఫెయిర్‌లో ఆవిష్కరింపబడింది.మూలకవితకు ఆంగ్ల అనువాదాన్ని తెలుగు అనువాదంతోపాటు ప్రచురించడం ఈ పుస్తకం ప్రత్యేకత.దీని వల్ల భాషాపరిశోధకులకు అనువాదకులకు ఎంతో ప్రయోజనకరమని డా.మామిడి పేర్కొన్నారు.అంతర్జాతీయ కవి ముఖచిత్రాన్ని పేజీనుండి ప్రచురించడమేగాక ఆ కవి సాహితీప్రతిభను కూడ సంక్షిప్తపరిచయాన్ని కూడా ఈపుస్తకంలో ప్రచురించారు. ఈ ప్రపంచకవిత ఓ దినపత్రికలో ఫీచర్‌గా ప్రచురింపబడింది. ప్రపంచకవితను బుక్‌ఫెయిర్‌లో విడుదల చేసారు మామిడి హరిక్రిష్ణ. ప్రపంచకవుల ఫోటోలను, మన భారతజ్ఞానపీఠాల సాహితీమూర్తుల ఫోటోలు, మన తెలుగుతేజోమూర్తుల ఫోటోలను బుక్‌ఫెయిర్‌లో పెద్ద ఫ్లెక్సీలతో ప్రద ర్శనకు పెట్టించారు డా.మామిడి . డా.ముదిగొండ శివప్రసాద్ చారిత్రిక రచనలు ఓ ప్రత్యేక స్టాల్లో అందుబాటులో ఉన్నాయి. పుస్తకప్రేమికలకు విందు పుస్తక ప్రదర్శన!

## ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వారే కబ్జాలకు పాల్పడుతున్నారు : ఆకుల సతీష్




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే కబ్జాలకు పాల్పడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కాపాడు తామని హైడ్రా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు చెప్తున్న కూడా కాంగ్రెస్ నాయకులే ఈ విధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే.. చెప్పే మాటలకి చేతలకి పొంతనలేదని ఆకుల సతీష్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 214, గాగిల్లపూర్, దుండిగల్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణం ఇంకా పూర్తికాక 2018 నుంచి ఉండగా, ఈ నిర్మాణాల పక్కనే పక్క సర్వే నెంబర్ అంటూ దాదావు 1500 గజాల్లో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, డబుల్ బెడ్ రూమ్ లను ఆనుకొని పెద్ద గోడౌన్, కమర్షియల్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా గత పది రోజులుగా పనులు జరుగుతున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కబ్జా నిర్మాణం ప్రత్యక్షంగా పరోక్షంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకుడు చెప్పారని ఒక కాంగ్రెస్ నాయకుడు దర్జాగా నిర్మాణ పనులు చేస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ లు ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసుకుని ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.అధికారులు చర్యలు తీసుకోకుంటే హై డ్రాకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్..మెడల్స్ అందించిన లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి విజయ్ రంగ, సైకం రేణుక రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: సేంట్ జార్జ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కొత్తపేట జిల్లా 320-డి తరవున డిసెంబర్ ప్రపంచమాథమాటిక్స్ డే సందర్భంగా,శనివారం వ్యాస ఆటల పోటీలలో గెలుపొందిన ఉత్తమ ద్వితీయ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ బి విజయ్ రంగ, లయన్ సైకం రేణుక రెడ్డి జోన్ చైర్మన్, లయన్ మొహమ్మద్ ఇస్మాయిల్ పాఠశాల చైర్మన్ మొహమ్మద్ నయాజ్ పాల్గొని బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా లయన్ విజయ్ రంగ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవ లలో భాగంగా ప్రతి నెల జిల్లా గవర్నర్ లయన్ నగేష్ పంపటి ప్రోత్సాహముతో ఆరోగ్య శిభిరలు, మానసిక వ్యక్తిత్వ వికాస అవగాహనా కార్యక్రమాలు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టత్మాకముగా తీసుకున్న మాదాకా ద్రవ్యల గురించి చెడు అలవాట్ల నుండి యువతను స్కిల్ డెవలప్మెంట్ సదస్సులు తమవంతు కృా ఎషి చేస్తామని చెప్పారు.

## డాక్టర్ పి మహేంద్ర రెడ్డికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు - గవర్నర్ విష్ణు దేవ్ వర్మ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు 2024ని డాక్టర్ పి మహేందర్ రెడ్డికి 27 డిసెంబర్ 2024న తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ వైద్య వృాఎత్తి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు చేసిన సేవలకు గాను అందించారు.డాక్టర్ పి మహేందర్ రెడ్డి 1976లో హైదరాబాద్ నగరంలోని రద్దీగా ఉండే మరియు జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతంలో ప్రైవేట్ ఆసుపత్రిని స్థాపించడంలో మార్గదర్శకు డిగా తన వృాఎత్తిని ప్రారంభించారు. చాలా తక్కువ సమయంలో ఆసుపత్రి పేరు కీర్తి అన్ని వ్యాధులకు ఇంటి రికార్డుగా మారింది. అతను తన అంకితభావం మరియు శ్రద్ధతో తన రోగులు మరియు కన్సల్టెంట్ల హృాఎదయాలను గెలుచుకున్నాడు. అతని వృాఎత్తిపరమైన సోదరభావం అతను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు విశిష్టమైన సేవలను అందించగలిగాడు. ఆయన అన్ని పదవులను ఏకగ్రీవంగా నిర్వహించారు. అతను స్టేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ ఆర్గనైజేషన్కు మార్గదర్శకుడు మరియు జాతీయ స్థాయిలో ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ను స్థాపించిన మొదటి వ్యక్తి. అతను ఆల్ ఇండియా ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ యొక్క ఆల్ ఇండియా ప్రెసిడెంట్గా కూడా పనిచేశాడు. డాక్టర్ పి మహేందర్ రెడ్డి డాక్టర్-పేషెంట్ స్థాయిలో మరియు డాక్టర్ ఇంట్రా గవర్నమెంట్ ఆఫ్ కోర్స్ డాక్టర్-పేషెంట్ స్థాయిలో వురాణ రచనలు చేశారు. ప్రో డాక్టర్ చట్టం కోసం చేసిన చర్యల ద్వారా వైద్యులపై దాడుల యుగం పరిష్కరించబడింది. రాష్ట్ర జాతీయ స్థాయిలో వైద్య రంగానికి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు ఆయన చేసిన అపారమైన కృాఎషి నేటి లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డుకు అర్హమైనది.

## పిల్లలతో సహా మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: పిల్లలతో సహా మహిళ అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు రాజీవ్గృా ఎహకల్పలో నివాసం ఉంటున్న మహబూబ్ అలీఖాన్కు భార్యా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 22న మహబూబ్ పని కోసం బయటకు వెళ్లి 23న వచ్చి చూసే సరికి ఇంట్లో అతని భార్య సహజా బేగం, పిల్లలు సల్మాన్ ఖాన్, అఫ్రీన్ బేగం కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు మహబూబ్అలీఖాన్ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

## కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రు లలో చికిత్స పొందిన పలువురు పేదలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజు రైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000, సీఎం సహాయనిధి నుండి మంజూరి చేయించడం జరిగిందన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ, 130, 125, 126డివిజన్ల లోని చెందిన వాసులు పి. సుజాత, వెంకమ్మ, క్రిష్ణ , షేక్ నూరిస్సా, శ్రీలతలకు రూ.60,000, నరేష్ కి రూ.40,000, లలితకి రూ.47,500 మంజూరి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో నిర్మిస్తున్న 100మీటర్ల రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌళిక వసతులు కల్పించేందుకు తగిన కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎంసి ఏఈ స్వరూప,వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,కాలనీ అధ్యక్షులు సారా వినోద్,కాలనీ ప్రతి నిధులు రాజు,శంకర్,నాయకులు,ఏంఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపీ ఈటల



కొంపల్లి మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారం అందిస్తానని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బౌరంపేట్ గవర్నమెంట్ స్కూల్ లో 800 పైగా విద్యార్థుల ఉన్న కారణంగా మంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని కౌన్సిలర్ పీసరి బలమణి కృష్ణారెడ్డి అభ్యర్థన మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి తెలిపిన వెంటనే స్పందించి తన ఎంపీ లాడ్స్ నిధుల కింద బోరు మంజూరు చేయించారు. శనివారం శంకుస్థాపన చేయడానికి బౌరంపేట్ జడ్పీహెచ్ స్కూల్ కి విచ్చేసిన ఎంపీ ఈటెల రాజేందర్ కి బౌరంపేట్ బీజేపీ నాయకులు స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈటెల రాజేందర్ కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కూల్లో ఇంకా ఏమేం సమస్యలు ఉన్నాయి, ఎలాంటి మౌలిక వసతులు కావాలో అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం స్కూల్ కు గ్రౌండ్ లేక పిల్లలకు చాలా ఇబ్బంది అవుతుందని, ప్రభుత్వ హై స్కూల్ కి 5 ఎకరాల స్థలం కేటాయించేలా చర్యలు తీసుకొనగలరని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ బీజేపీ నాయకులు డా ఎస్ మల్లారెడ్డి, పీసరి కృష్ణారెడ్డి, నల్ల రామచంద్రరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, సరుగారి సత్తిరెడ్డి, నర్సింహా చారి, ప్రశాంత్, వీరేష్కుమార్, రోజా, సీతారాం రెడ్డి, అశోక్, మన్మోహన్, ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీధర్, పద్మప్రియ, భాస్కర్ గౌడ్, జయశ్రీ, దనరాజ్, రాజు, అనిల్, జగన్, విద్యార్థులు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీ వాసుల సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి

### అధ్యక్షులు భాస్కర్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..కాలనీ వాసుల సమిష్టి కృషి తోనే అభివృద్ధి సాధ్యమని శ్రీశ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శి సుభాష్ రెడ్డి లు పేర్కొన్నారు. శనివారం కాలనీలో అసోసియేషన్ అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కమిటీ సలహాదారులు కృష్ణాన్ ,ఠాగూర్,చంద్రమౌళి లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళిక వసతుల పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి లు సహాకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శంకర్ రావు,కృష్ణారెడ్డి,పభ్రాకర్ రెడ్డి,ఇందర్రెడ్డి,కొండల్ రెడ్డి,సుబ్బారావు లు పాల్గోన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్లుగా గోవర్ధన్, తనుజా



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్షిప్లో హైదరాబాద్కు చెందిన భారత నంబర్ వన్ సెయిలర్ గోవర్ధన్ పల్లారా సబ్ జూనియర్ విభాగంలో విజేతగా నిలిచాడు. భారత రెండో ర్యాంకర్ దీక్షిత కొమరవెల్లి రన్నరప్గా నిలిచింది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో హైదరాబాద్ సెయిలర్ తనుజా కామేశ్వర్ ట్రోఫీ గెలిలిచింది. మొత్తం తొమ్మిది రేసుల్లో గోవర్ధన్ 25 పాయింట్లతో అగ్రస్థానం సాధించాడు. చివరి రేసుకు ముందు అతను ఓవరాల్గా రెండవ స్థానంలో నిలిచాడు. ఆఖరి రేసులో గోవర్ధన్, దీక్షిత మధ్య హోరాహోరీ పోటీ నిలిచింది. ఒక దశలో నాలుగో స్థానానికి పడిపోయిన గోవర్ధన్ చివరి లెగ్లో అద్భుతంగా పుంజుకొని తిరిగి అగ్రస్థానానికి వచ్చాడు. ఆఖరి రేసులో రెండు నుంచి 14వ స్థానానికి పడిపోయినా .. ఓవరాల్గా 27 పాయింట్లతో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. దాంతో గోవర్ధన్ రాష్ట్ర సబ్ జూనియర్ చాంపియన్గా, దీక్షిత రన్నరప్గా నిలిచారు. నేను ఇంతకు మించిన సవాల్తో కూడిన చాంపియన్షిప్లో ఎన్నడూ పోటీ పడలేదు. చివరి రేసులో నేను గెలవడం అదృష్టం. దీక్షితది దురదృష్టం. ఎందుకంటే గాలి పూర్తిగా నాకు అనుకూలంగా వీచింది అని గోవర్ధన్ పేర్కొన్నాడు. నల్లగొండ కు చెందిన గిరిజన కుర్రాడు శ్రవణ్ కత్రావత్ ప్రత్యర్థుల నుంచి ఎలాంటి సవాల్ లేకపోవడంతో రాష్ట్ర బాలుర జూనియర్ చాంపియన్గా నిలిచాడు. ఆదివారి జరిగే చివరి రేసులో అతను పోటీ పడాల్సిన అవసరం లేకుండా పోయింది. కాగా, శనివారం మొత్తం రాష్ట్ర చాంపియన్షిప్ పోటీల్లో హైదరాబాద్ ఉద్భవ్ స్కూల్కు చెందిన తనుజా కామేశ్వర్ సత్తా చాటింది. డబుల్ హ్యాండ్ స్కిఫ్ క్లాస్, డబుల్ హ్యాండర్ డింగీ క్లాస్, ఐఎల్సీఏ4 సింగిల్ హ్యాండర్ విభాగాల్లో మూడు స్టేట్ చాంపియన్షిప్ స్వర్ణాలతో హ్యాట్రిక్ సాధించింది. ఆదివారం ముగిసే పోటీల్లో తనుజా కామేశ్వర్ ఈ టోర్నీల్లో అత్యంత విజయవంతమైన సెయిలర్గా మారనుంది. ఇప్పటికే స్వర్ణాలు ఖాయం అవ్వడం తో ఆమె చివరి రేసులో పాల్గొనాల్సిన అవసరం లేకుండా పోయింది. ఆదివారం సాయంత్రం 4 గంటలకు సంజీవయ్య పార్క్లోని యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్లో టోర్నీ ముగింపు,బహుమతుల ప్రదానోత్సవం జరగనుంది. రామన్ మెగసెసే అవార్డు గ్రహీత మరియు జాతీయ బాలల హక్కుల కమిషన్ మాజీ చైర్పర్సన్ డా.శాంత సిన్హా , తెలంగాణ ప్రభుత్వం సమాచార సాంకేతిక, పరిశ్రమలు, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేస్తారు.



# రక్తి కట్టించిన రాయభారం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃచోడేశ్వర నాట్య కళా మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్లో ప్రదర్శించిన నాటక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా చాగంటి సాయిలక్ష్మి, దుర్యోధనుడుగా పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, కర్ణుడుగా మల్లాది వెంకటరమణ, వికర్ణుడుగా బుర్రా మంగేశ్వరశాస్త్రి, విదురుడుగా పొత్తూరి సుబ్బారావు, ధృతరాష్ట్రుడుగా పి. ఎల్. నరసింగరావు, గాంధారిగా పి. సావిత్రి, భీష్ముడుగా మల్లాది భాస్కర్, ద్రోణుడుగా ఎమ్. రామ్మోహన్‌రావు, అశ్వత్థామగా బి. నారాయణ స్వామి నటించి నాటకాన్ని రక్తి కట్టించారు. నాటకానికి ఎన్. భాస్కర్‌రావు సంగీత దర్శకుడుగా మంచి సంగీతాన్ని అదించగా, ఎమ్. ఎస్. సాయి హరీష్ సహకారాన్ని అందజేశారు. నాటక ప్రదర్శనకు ముందు జరిగిన కార్యక్రమంలో శతాబ్ది దాటిన మహనీయులకు అభినందన సభలో వక్తలు మాట్లాడుతూ కృష్టమూర్తి దేశం కోసం సైన్యంలో చేరి సరిహద్దు ప్రాంతంలో గస్తీ కాసిన ధీరుడని, స్వాతంత్ర్య సమరయోధుడని, కమ్యూనిష్టు నాయకుడని, నాటక రంగాన్ని ప్రోత్సహించిన గొప్ప కళాకారుడు అంటు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఏటుకూరి సోదరులు సమాజానికి అందించిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. సభలో పెమ్మరాజు పూర్ణచంద్ర, రవీంద్ర, కిషోర్, పెమ్మరాజు లక్ష్మినారాయన, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అంటరానితనంలో బీసీలు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరుల పట్ల నిరసన వ్యక్తం చేసిన మేధోమథనం
- బిసిల రాజకీయ ప్రాతినిధ్య లేమిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టిన బిసి మేధోమథనం




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వచ్చే జనాభా గణనలో కులగణనను చేపట్టాలని మేధోమథనం కేంద్రాన్ని డిమాండ్ చేసింది. దేశంలో బిసిలను రెండవ తరగతి పౌరులుగా చూస్తుండడం పట్ల నిరసన వ్యక్తం చేసిన మేధావులు, సామాజికవేత్తలు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సమానత్వంకై పోరుబాటకు నిర్ణయించిన మేధోమథనం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్‘14, 15, 16, 18, 19, 21, 22, 38, 39, 243 (డి), 243 (టి), 340, 7వ షెడ్యూల్ లిస్టు‘1, 2 మరియు 3 లలో ఉన్న క్ర.సం. 20, 23, 24, 30, 45 లు, వాటి స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టడంలో వైఫల్యం అవుతున్న తీరుపై సుదీర్ఘంగా చర్చించిన మేధోమథనం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, కులసర్వేను సంపూర్ణస్థాయిలో నిర్వహించాలి. ఆ సమాచారం, గణాంకాల ఆధారంగా బిసిల విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్. బిసిలను ఓటు బ్యాంకులుగా, సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా మాత్రమే పరిగణిస్తుండడం పట్ల వెల్లివిరిసిన నిరసన. బిసి రాజకీయ సిద్ధాంత భావజాల వ్యాప్తికి వివిధ రూపాలలో కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయం. ఎజెండా రూపకల్పనకు నిపుణులు, అనుభవజ్ఞులతో వివిధ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం. దశల వారీగా అన్ని జిల్లాల్లో రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు, ఉద్యమాల నిర్వహణకు కమిటీల ఏర్పాటు. సామాజిక మాధ్యమాలలో ప్రజలను చెతన్యవంతం చేసే దిశగా వివిధ కార్యక్రమాలను రూపొందించడానికి నిపుణుల కమిటీ ఏర్పాటుకు నిర్ణయం. కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను తక్షణ అమలుకు డిమాండ్ చేసిన మేధోమథనం. స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బిసిలకు రిజర్వేషన్ల అమలుకు న్యాయ నిపుణులతో చర్చించి, ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసిన మేధోమథనం సదస్సు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ జాబితాను ఉప కులాల వారీగా వర్గీకరించి, 42% రిజర్వేషన్లను అమలులోకి తేవాలి.బిసిలకు చట్ట సభలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా, రాజకీయ ప్రాతినిధ్యం సాధించకుండా, సమాజంలో అసమానతలు తొలగిపోవడం అసాధ్యమని బిసి మేధోమథన సభ అభిప్రాయపడిరది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం, 75 ఏళ్లుగా రాజ్యాంగం అమలు అనంతరం కూడా బిసిలు ప్రజా ప్రాతినిధ్యంను సమానత్వంగా సాధించని కారణంగా రాజకీయ అంటరానితనంను ఇప్పటికి అనుభవిస్తున్నారని మేధోమథనం తీవ్ర నిరసనను వ్యక్తంచేసింది. ఈ వర్గాలను ఎంత సేపూ ఓట్లేసే యంత్రాలుగా, సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే పరిమితం చేస్తుండడంతో సమాజంలో తీరని హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయని మేధోమథనం విచారంను వ్యక్తంచేసింది. శనివారం నాడు నగరంలోని సోమాజిగూడ ప్రెస్క్లబ్లో 75 సంల భారత రాజ్యాంగం ‘ రాజకీయ అంటరానితనంలో బిసిలు అనే అంశంపై మేధోమథన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్, జాతీయ సామాజిక న్యాయవేదిక సమన్వయ కర్త డా వకుళాభరణం కృాఎష్ణమోహన్రావు అధ్యక్షత వహించారు. , ఆచార్య కె.మురళీమనోహర్, సామాజిక తత్త్వవేత్త బి.ఎస్.రాములు కీలక ఉపన్యాసాలు చేశారు. కార్యక్రమ సమన్వయ కర్తలుగా దేవళ్ల సమ్మయ్య, కొట్టె సతీష్లు వ్యవహరించారు.జనాధిక్య కులాలు, జనంలేని కులాలుగా బిసిలను విడదీసి ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలు ఇన్నాళ్లుగా బిసిలలో అనెక్యతను పెంచుతున్నాయనే దిశగా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఆధిపత్య వర్గాలు రాజకీయంగా తమ ఎదుగుదలే లక్ష్యంగా పైకి కనిపించని ఎజెండాలతో బిసిలను వాడుకుంటున్నాయని, అణిచివేస్తున్నాయని బహిరంగంగానే పలువురు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే బిసిలను ఏకం చేసే విధంగా రాజకీయ సిద్ధాంత భావజాలాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని మేధోమథనం ఏకగ్రీవంగా తీర్మానించింది. దేశంలోని బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మున్నగు రాష్ట్రాలలో బిసిలే పార్టీలను పెట్టుకొని రాజ్యాధికారాన్ని కైవసం చేసుకుంటున్నప్పుడు, తెలంగాణ రాష్ట్రంలో కూడా అది ఎందుచేత సాధ్యం కావడం లేదు అనే దిశగా చర్చోపచర్చలు జరిగాయి. అధికారాన్ని కైవసం చేసుకునే దిశగా స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయాలని, వచ్చే ఎన్నికల నాటికి అధికారంలోకి రావలసిన కార్యాచరణను రూపొందించాలని, ప్రణాళికబద్ధంగా ఉద్యమాలను నిర్మించాలని మేధోమథనంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు బిసిలకు అన్ని రంగాలలో జరిగిన అన్యాయాలపై సోదాహరణంగా, సాధికారికంగా అనేక సంఘటనలు, గణాంకాలు, సమాచారాలతో సవివరంగా పలువురు మేధోమథనంలో చర్చించారు. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాల యాలకు చెందిన విశ్రాంత, ప్రస్తుత ప్రొఫెసర్లు, సామాజిక వేత్తలు, జర్నలిస్టులు, వివిధ రంగాల నిపుణులు, కవులు, సాహితీవేత్తలు, కళాకారులు, కులసంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ప్రధానంగా రాష్ట్రంలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాడి వేడిగా సాధికారికంగా చర్చ జరిగింది. ఈ మేధోమథనంలో పాల్గొన్న ప్రముఖులు : పి.ఎల్. విశ్వేశ్వరరావు, , ప్రొ నరేంద్ర బాబు, ప్రొ పార్థసారథి, డా ఎస్.పృాఎథ్వీరాజ్, ప్రొ భాస్కర్, సాగర బేగమ్, ప్రొ భాగయ్య, డా కోరె రాజ్కుమార్, డా అంకం, లయన్ వేణుమాధవ్, దుంద్ర కుమారస్వామి, అధ్యక్షులు, జాతీయ బిసి దళ్, ఆకర్ష్, పాల్వాయి శ్రీనివాస్ నాయీ, గుజ్జ రమేష్, పులిపాటి శ్రీనివాస్, మేరు భాస్కర్రావు, రాచమల్ల బాలకృాఎష్ణ, నర్మద, విజయ ధర్మపురి, సతీష్ కొట్టె, కొంగర శ్రీరాములు, కోలా శ్రీనివాస్, ఎం.ఎన్.మూర్తి, కొండా వెంకటరమణ, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కిరణ్, డా దత్తాత్రి, ఓయు విద్యార్థి నాయకులు మధు, రాజేందర్, ప్రొ కవిత, ప్రొ రమాదేవి, రాచమల్ల బాలకిషన్, శ్రీమతి ఎం.భాగ్యలక్ష్మి, సాయి పటేల్, తాండూరు రాజ్కుమార్, వివిధ రంగాల నిపుణులు, సామాజిక వేత్తలు, కులసంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ మేధోమథనం సుమారు 5 గం.ల పాటు కొనసాగింది.గురువారం నాడు మరణించిన దివంగత మాజీ ప్రధానమంత్రి డా మన్మోహన్ సింగ్కు మేధోమథనం సభ ఆరంభంకు ముందు సంతాప సూచకంగా మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. మేధోమథనం అనంతరం కార్యక్రమ వివరాలను, తీర్మానాలను, భవిష్యత్ కార్యాచరణను డా వకుళాభరణం కృాఎష్ణమోహన్రావు, ఆచార్య కె.మురళీ మనోహర్లు మీడియాకు వివరించారు.

## ఆల్వాల్‌లో ఘనంగా పి. జనార్ధన్ రెడ్డి వర్ధంతి

### పేదల పెన్నిధి, కార్మిక పక్షపాతీ పి. జనార్ధన్ రెడ్డి : మైనం పల్లి




ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్, హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆల్వాల్ కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామల్కాజ్గిరి నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు హాజరై పి. జనార్ధన్ రెడిఫ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి. జనార్ధన్ రెడ్డి గొప్ప రాజకీయ నాయకుడని, పేదల పెన్నిధి,, కార్మిక పక్షపాతీ అని కొనియాడారు. ఆయన పేదల పక్షాన నిలబడి అనేక మంది పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించడం, వారి సంక్షేమమానికై అనుక్షణం తపించే వారని అన్నారు. పరిశ్రమల్లో కార్మికులు శ్రమ దోపిడీని ప్రశ్నించి, వారి ఆగడాలను అడ్డుకొని కార్మిక నాయకునిగా ఎదిగి కార్మికులు యూనియన్లకు అధ్యక్షిణిగా పని చేశార న్నారు. కాంగ్రెస్ లో మంత్రిగా పని చేశారని, నిజాయితీ గా ఉంటూ పెదప్రజల గుండెల్లో గుడుకట్టుకున్నా రని వివరించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, చంద్ర శేఖర్, కృాఎష్ణ గౌడ్, బలవంత రెడ్డి, శివకుమార్, కేబుల్ శేఖర్, నాగేశ్వర్ రావు, కిట్టు, సంజీవ్ కుమార్, సంతోష్ రెడ్డి, సంతోష్ సాగర్, ఓంకార్, శకుంతలా నాయుడు, పద్మ, నిర్మల, లక్ష్మి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాగర్ కాంప్లెక్స్ కాలనీ ఫేస్– 1 లో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ – 1 వె ల్ఫేర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు, కాలనీ సభ్యులు, ఎల్ఐసి రిటైర్డ్ బ్రాంచ్ మేనేజర్, వనస్థలిపురం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సాగర్ కాంప్లెక్స్ ఫేస్– 1 కాలనీ అధ్యక్షుల సమక్షంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ – 1 కాలనీ రోడ్డు నెంబర్ 12 లో ఉన్న ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో సీనియర్ రిటైర్డ్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వనస్థలిపురం ఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ రామచందర్‌రావు, ఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్, సాగర్‌కాంప్లెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు హాజరై కాలనీ సభ్యులతో కలిసి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎల్ఐసి బ్రాంచ్ ప్రీమియర్ కస్టమర్స్ హెల్ప్ సర్వీస్ సెంటర్ సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ – 1 కాలనీ రోడ్ నెంబర్ 12 బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ హయత్‌నగర్ సర్కిల్ 3 ఎ కాలనీ అధ్యక్షులు నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తు కాలనీలో నెలకొల్పిన ఎల్ఐసి బ్రాంచ్ ప్రీమియర్ కస్టమర్ హెల్ప్ లైన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ ఐలమ్ రాజు రమేష్ 2024 సంవత్సరానికి గాను కొత్తగా వంద యల్.ఐ.సి పాలసీలు పూర్తి చేసి అత్తుత్తమ ఏజెంట్‌గా సెలెక్ట్ కావడం వారి ఉత్సాహానికి పరిపూర్ణత పనికి చిహ్నం అని ఈ సందర్భంగా నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## గౌలిపురా కమేళాను అమ్ముకున్న బల్దియా అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ అరె కటిక కులస్థుల–సి.పి.ఎం.ధర్నా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆధునీకంగా నిర్మించిన గౌలిపురా కమేళాను లాంఛనంగా ప్రారంభించకుండా,ఏకంగా ఇట్టి స్థలాన్ని అమ్ముకున్న బల్దియా అధికారులమీద వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ గౌలిపురా అరె కటిక సంఘం,సి.పి.ఎం. ఆధ్వర్యంలో కమీషనర్ కార్యాలయంవద్ద నిరసన ధ ర్నాను నిర్వహించారు. ఈ అనంతరం అరె కటిక గౌలిపురా సంఘం అధ్యక్షులు యు. యశ్వంత్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్,కోశాధికారి జె. బాబురావులు మాట్లాడుతూ బండ్లగూడ మండలం కందికల్ గ్రామ పరిధిలో నిజాం కాలంలో గౌలిపురాలో సర్వే నెం.242లో కమేళాకోసం 4.20 ఏకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, అప్పటినుంచి ఈ స్థలంలో సుమారు 500 అరె కటిక కులస్థుల కుటుంబాలు ఈ కమేళామీద ఆధారపడి బ్రతుకు జీవనం కొనసాగిస్తున్నారని,ఈ కమేళామీదే కురుమ,గొల్ల,ముస్లీం,ఏస్సీ,ఏస్టీ కులానికి చెందినవారుసైతం ఈ కమేళాలో వివిధ పనులు చేపడుతూ జీవనోపాధిని పొందుతున్నారని వారు చెప్పారు. ఈ కమేళాను ఈ003లో మూసివేయడం జరిగిందని,తాము చేపటిన పోరాటంవల్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఈ కమేళాను అధునీకంగా తీర్దిదిద్దేందుకుగాను ఆధునీక నిర్మాణ పనులు చేపట్టి,2009 సంవత్సరంలో నిర్మాణ పనులు పూర్తిచేసి,ప్రారంభానికి కమేళాను సిద్ధం చే సిందన్నారు. అన్ని హంగులతో నిర్మించిన ఆధునీక భవనాన్ని ప్రారంభించడంలో గత 15 ఏళ్లుగా కాలయాపన చేయడంతో,గౌలిపురా కమేళా ప్రారంభానికి నోచుకోలేదని,దీంతో తమ కులస్థులు,ఇతరులు కమేళా భవనం బయట కూర్చొని కుల వృత్తికి సంబంధించిన వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. గౌలిపురా కమేళాకోసం కేటాయించిన స్థలాన్ని అమ్ముకున్న బల్దియా అధికారులమీద వెంటనే చర్యలు తీసుకుని తమకు తగిన న్యాయం చేయాలని వారు బల్దియా కమీషనర్ ఇలంబర్తికి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో అరె కటిక కులస్థులు,సి.పి.ఎం. నేతలు, వివిధ కులాలవారు పాల్గొన్నారు.

# న్యాయవాదులుగా సమాజం పట్ల బాధ్యతగా మెలగాలి

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కుమార్ మొలుగారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : న్యాయవిద్య పట్టాలను అందుకున్న విద్యార్థులు సమాజం పట్ల మరింత బాధ్యతగా మెలగాలని, అధునాతన సాంకేతికతతో కక్షిదారులకు సత్వర న్యాయం దక్కేలా చూడాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కుమార్ మొలుగారం అన్నారు. శనివారం పటాన్ చెరు మండలం ముత్తంగిలో విశ్వభారతి లా కాలేజీ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కుమార్ మొలుగారం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా 2020- 2023, 2021- 2024లలో న్యాయవిద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ లాంటి ఆధునాతన సాంకేతికతను సద్వినియోగం చేసుకొని కక్షిదారులకు సత్వర న్యాయం దక్కేలా చొరవ చూపాలన్నారు. నిరంతర అధ్యయనంతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. న్యాయ రంగంలో భవిష్యత్తు తరలకు ఆదర్శంగా ఉండేలా కొత్త ప్రయాణం ప్రారంభించాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఖాశీం మాట్లాడుతూ న్యాయవాదులు రాసే పిటిషన్ ఒక జీవితాన్ని నిలబెడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. డ్రాఫ్టింగ్ ఎంత బాగా రాస్తారనే విషయాన్ని బట్టే న్యాయవాది ఎదుగుదల ఉంటుందని వివరించారు. లా డిగ్రీ చాలా అత్యుత్తమమైనదని, దాన్ని సమాజహితం కోసం సద్వినియోగం చేయాలన్నారు. సాహిత్యం మీద పట్టు వున్నవాళ్లు కోర్టుల్లో అద్భుతంగా వాదించగలరన్నారు. అనంతరం 2021- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి అనంత రాజమ్మ స్మారక అవార్డులను అందించారు. వెంకట మధు కుమార్ గోల్డ్ మెడల్ అందుకోగా, సిల్వర్ మెడల్ ను భాగ్యవతి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి లా కాలేజీ కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, ఫ్యాకల్టీ సభ్యులు తేజశ్రీ, కీర్తి, రమ్యశ్రీ పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేసారు. మొత్తం 248 మందికి పట్టాలు అందించారు.

# భారత దేశ ఉన్నతికి మన్మోహన్ సేవలు చిరస్మరణీయం

## హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర నేలపాటి రామారావు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ మరణం దేశానికి తీరని లోటని, ఒక ఆర్థిక వేత్తను కోల్పోవడం భాధాకరమని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు అనానరు. భారత మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తు టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి సూచనమేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనస్థలిపురం కాంప్లెక్స్లో కొవ్వొత్తులతో మన్మోహన్కు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ వద్ద మన్మోహన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా నేలపాటి రామారావు మాట్లాడుతూ సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, ప్రపంచంలో భారత దేశాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టడంలో మన్మోహన్సింగ్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. భారత దేశం గొప్ప మేదావిని కోల్పోయిండని ఈ సందర్భంగా నేలపాటి రామారావు తెలిపారు. మన్మోహన్సింగ్ సేవలను దేశ ప్రజలు ఎప్పటికి మరువలేరని వివరించారు. ఈ కార్యక్రమంలో టి.పిసిసికార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి నికేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష నాయక్, నాయకులు గజ్జి శ్రీనివాస్యాదవ్, మహిళా అధ్యక్షురాలు స్వర్ణమాధవి, దాము మహేందర్ యాదవ్, డిసిసి కార్యదర్శి రెంటాల కృష్ణ కంది కంటి శ్రీధర్గౌడ్, బొంగు వెంకటేష్గౌడ్, ఉమేష్గౌడ్, బాలు యాదవ్, వేణు, బాలాజీ, భాను, రత్నకుమారి, రవి, నాగేశ్వర్రావు, సుధీర్, శ్రీను, విష్ణువర్దన్, అంతటి శ్రీనివాస్గౌడ్, సూర్యనారాయణగౌడ్, లక్ష్మన్, వినేష్రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

# పీజేఆర్కు ఘన నివాళులు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎల్పీ నాయకులు, మాజీ మంత్రి దివంగత పి.జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆనంద్నగర్ కాలనీలో ఉన్న పీజేఆర్ విగ్రహానికి అలాగే హేమావతినగర్ కూడలిలో ఆయన చిత్ర పఠానికి వారు పుష్పాలతో నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు ఎర్ర కృష్ణ కుమార్ మాట్లాడుతూ రాత్రిపగలు తేడా లేకుండా ప్రజలకు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు వెంటనే అక్కడకు చేరుకొని వారికి అండగా నిలవడంతో పాటు సమస్య పరిష్కారానికి కృషి చేయడం ప్రజలు ఎన్నటికి మరచిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు రవి గౌడ్, మోసిన్ ఖురేషి, ఖాజా పాష , సురేష్ గౌడ్, శ్రీనివాస్, జాహంగీర్, యాకమ్మ, ఉమ, కుమారి, మేరి తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పీజేఆర్

### వర్ధంతి కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్నగర్,.మేజర్ న్యూస్.. వీరువారు అను తేడా లేకుండా తన దగ్గరికి వచ్చిన ప్రతీ పేదవాడి కన్నీళ్ళు తుడిచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం కూడపెట్టుకున్న నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి అని కొనియాడారు రహ్మత్నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి. ప్రజా నాయకుడు మాజీ మంత్రి దివంగత పీజేఆర్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని రహ్మత్నగర్ కూడలి, శ్రీరాంనగర్, ఎస్పీఆర్హిల్స్లోని పీజేఆర్ విగ్రహాల వద్ద సీఎన్.రెడ్డి శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పీజేఆర్ ఎస్పీఆర్హిల్స్ ఉమ్మడి బస్తీల ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్ష్యులు , పీజేఆర్ టెంపుల్ నిర్మాత వేముల యాదయ్య ఆద్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సీఎన్.రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని పీజేఆర్కు పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎర్రగడ్డ... సీఎల్పీ నాయకులు, మాజీ మంత్రి స్వార్గీయ పి.జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారుడు, మాజీ శాసనసభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ అధ్యక్ష్యులు, సంఘ సేవకులు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి పీజేఆర్ చిత్ర పఠానికి నివాళులు అర్పించారు.



# పేరుమోసిన ఘరానా చోరీ–స్నాచింగ్ ముఠాను పట్టుకున్న కుల్సుంపురా పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃపలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలు,స్నాచింగ్తోపాటు హత్య యత్నం కేసుకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న ఘరానా ముఠాను కుల్సుంపురా పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు మోటర్ సైకిళ్లు,కంట్రీమేడ్ పిస్టోల్,కత్తి,11 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి,శనివారం తన కార్యాలయంలో కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్,కుల్సుంపురా ఇన్స్పెక్టర్ కొరని సునీల్తోకల్సి విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. రాజేంద్రనగర్ చింతల్మేట్కు చెందిన సయ్యద్ అబుల్ హసన్ (32),యాకుత్పురా యాకుత్ మహల్ థియేటర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ తాలెబ్ అలీ (23),రాజేంద్రనగర్ చింతల్మేట్కు చెందిన సైఫ్ అలీ మీర్జా (19)లుకల్సి ఓ గ్యాంగ్గా ఏర్పడి,ఈనెల24వ తేదిన తెల్లవారు జామున పురానాపూల్ వంద ఫీట్ల రోడ్డులో ఈ ముగ్గురు కత్తులు,కంట్రీమెడ్ పిస్తోలు చేతపట్టి ఆ రోడ్డుగుండా వాహనంమీద వస్తున్న గుడిమల్కాపూర్కు చెందిన ఆర్. కృష్ణ అనే వ్యక్తి వస్తుండగా, అతన్ని ఈ ముఠా చుట్టుముట్టి,కత్తితో బెదిరించి, అతనివద్దనుంచి ద్విచక్రవాహనం,మొబైల్ను తస్కరించుకుని పరారీ అయినట్లు డి.సి.పి. తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేకంగా కుల్సుంపురా పోలీసులు ఓ టీమ్గా ఏర్పడి,నిందితులకోసం తీవ్రంగా గాలిస్తుండగా,ఈనెల 28వ తేదిన తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు ఘరనా నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి ద్విచక్రవాహనం,పిస్తోలు,మారణాయుధాలు,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి.మహ్మద్ మునవర్,కుల్సుంపురా ఇన్స్పెక్టర్ కొరని సునీల్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పీజేఆర్ సేవలు మరవలేనివి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గ లోని తన కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత పి.జనార్దన్ రెడ్డి (పిజెఆర్) 17వ వర్ధంతి సందర్భంగా పిజెఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ నుండి ఐదుసార్లు పి.జనార్దన్ రెడ్డి (పిజెఆర్) ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు అభివృాఎద్ధి పనులు మరవలేనివని ఆయన గుర్తు చేశారు, పిజెఆర్ ఆశయాలు యువతకు ఆదర్శం అని ఆయన అన్నారు, కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని చెప్పారు, ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటన్న, సంజీవరావు, సునీల్ యాదవ్, కర్క నాగరాజు, లక్ష్మీనారాయణ, నజీర్ బాయ్, ర్మేష్, జెర్రిపాటి రాజు, సోను, అలీ భాయ్, ముస్తఫా, శ్రీధర్ చారి, బాబురావు, రామకృాఎష్ణారెడ్డి, గిరి నాయుడు, జావేద్ భాయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




రహ్మత్నగర్.. మజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తు శనివారం తన కార్యలయంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, రహ్మత్నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించి తమ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సహకరిస్తాం

### బిజెపి నేత సురభి రవీందర్ రావు




నిజాంపేట్, మేజర్ న్యూస్: అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో వివిధ బస్తీల నుండి ఎం డి ఎస్ క్రికెట్ లీగ్ లో 20 టీంలు పాల్గొనడం జరిగినది. వీటిలో శంశిగూడ నుండి 5 టీములు, అల్విన్ కాలనీ నుండి 5 టీములు, జగద్గిరిగుట్ట నుండి 5 టీములు, ఎల్లమ్మ బండ నుండి 5 టీములుతో కలసి మొత్తం 20 క్రికెట్ టీం లు పాల్గొన్నాయి. ఈ ఎం డి ఎస్ క్రికెట్ లీగ్ భరత్, దివాకర్ మరియు యశ్వంత్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెంట్ కార్పొరేటర్ సురభి రవీందర్ రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ చెన్నమనేని స్రవంతిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సురబి రవీందర్ రావు మాట్లాడుతూ యువతను విద్యలోనే కాదు క్రీడల్లో కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతగానో ఉందని, యువతలో ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో సహాయపడతాయని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆదర్శమైన మాటలను మాట్లాడి యువ తను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో గెలుపొం దిన వారిని నగదు బహుమతి మరియు మెడల్స్ ల తో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 250 మంది క్రీడాకారులను సురభి రవీందర్ రావు అభినందించారు. ఈ క్రికెట్ లీగ్ ను ఏర్పాటు చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించి ఇలాంటి కార్యక్రమాలని మరింత ఏర్పాటు చేసి యువతలో ఉత్సాహాన్ని నింపమని , దానికోసం మేము మా వంతు సహాయాన్ని సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆల్వాల్ ఇందిరానగర్‌లో విశ్వసస్టేబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరాన్ని స్థిరమైన శుద్ధమైన హరిత యత పట్టణముగా తీర్చిదిద్దే ఉద్దేశంతో విశ్వ స్వచ్ఛంద సంస్థవారు విశ్వ వ్యర్ధరహిత హైదరాబాద్ 2027 అనే కార్యక్రమాన్ని చేపట్టాగా ముఖ్య అతిధిగా మల్కాజ్గిరి నియోజకవర్గం శాసన సభ్యులు హాజరై ప్రారంభించినారు. శనివారం ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ కామ్యూనిటీ హాల్ లో ప్రారంభించిన యి అవగాహన కార్యక్రమంలో ముందుగా నిర్వాహకులతో కలసి ఎం ఎల్ ఏ., మర్రి రాజశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి న అనంతరం ఆయన మాట్లాడుతూ . ఈ సంస్థ ఎటువంటి లాభమును అపేక్షించకుండా స్వచ్ఛందంగా సామాజిక మార్పు తీసుకురావడానికి ప్రభావశీలమైన ఇంత మంచి కార్యక్రమాలను చేపడుతూ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిర్వహిస్తున్న యి కార్యక్రమానికి నన్ను పిలువడం నాకు చాలా ఆనందంగా ఉండన్నారు. యి సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. మీరు చేసే ఇలాంటి కార్యక్రమాలు ఇతర కలనిలకు సోర్తి కలిగించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తదితరులు చెత్తను, పొడి చెత్తను వేరు వేరు గా చేసి చెత్త ఆటో లకు ఇవ్వాలని సూచించారు. నేను ఒక వ్యాసం చదివాని, అందులో ఒక్క హైదరాబాడు నగరం సగటున రోజుకు ఏడు వేల టన్నుల చెత్తను ఉత్పత్తి చేస్తున్నామని పెరకున్నారని వివరించారు. చెత్తను ఒక చోట దంపు చెయ్యడం కూడా నిడొక సమస్యగా మారిందని, దంపు చేసిన చోట చుట్టూ ప్రక్క ప్రాంతాలకు దుర్గంధం వ్యాపించడం, భూగర్భ జలాలు కలుషితం అవ్వడం వంటి సమస్యలు ఉత్పన్నామౌతున్నాయని అన్నారు రేపటి మన భవిష్యత్తులో మనం ఎదుర్కోబ్యే చాలెంజ్ ల్లో ముఖ్యంగా సెల్ వాడకం ఇది క్యాన్సర్ కన్నా ప్రమాధాకరమైందని, ఇది పిల్లలను మానసికంగా ఏదుగకుండా చేస్తుందని తెలిపారు,రెండవ సవాల్ ప్లాస్టిక్ వినియోగం వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకుండా బట్ట తో చేసిన సంచులు వాడుకోవడం చేయాలని, ప్లాస్టిక్ విచ్చాలావుందీగా వాడటం వల్ల భీమిపై ప్లాస్టిక్ వ్యరతాలు పోరలాగా ఏర్పడి భీమిలోకి వర్షపు నీటిని ఇంకానీయకుండా చేస్తుందని దీనితోపెను ప్రమాదం పొంచివున్నాడని అన్నారు. మూడోది చెత్త అని అవగాహన కల్పించారు.. .వ్యర్థ ఉత్పత్తులను ఉత్పన్నమయ్యే చోటనే నిర్మూలించి వాటిని భూమిలోనికి చేరే ప్రక్రియను నిరోధించి పర్యావరణ పరిరక్షణకు కృాఎషి చేయాలని తెలియపరిచారు ఇందిరానగర్ కమ్యూనిటీ హాలు ఇందిరా నగర్ కాలనీ లోతుకుంట నందు సమావేశము ఏర్పాటు చేయడమైనది ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరైనారు మన ప్రాంతాన్ని కాలుష్య రహిత వ్యర్థ రహిత ప్రాంతముగా ఏర్పాటు చేయుటకు తమ వంతు పాత్ర నిర్వహించవలసిందిగా అవగాహన కల్పించారు ఈ సంస్థతోపాటు విశ్వ సస్టైనబుల్ ఫౌండేషన్ అనే పర్యావరణ సేవకులు సహజ సమాజము, ఆరోగ్యకరమైన సమాజం కోసం వీరి ముఖ్య ఉద్దేశము ప్లాస్టిక్ రహిత సమాజం ఎంతో కృాఎషి చేస్తున్న యువకుడు వినయ్ మరియు అతని సహచరుల నో అభినందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మణరావు పెద్ది రమేష్ అరుణ్ కుమార్ వెంకటనారాయణ విశ్వ సస్టేబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు సూర్యనారాయణ వినయ్ మంచాల బ్రహ్మాచారి కాలనీ వాసులు పాల్గొన్నారు

## గోషామహల్ నియోజకవర్గంలో టి.డి.పి. సభ్యత్వ నమోదును ప్రారంభించిన టి.డి.పి.పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్‌కు టి.డి.పి.పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు శనివారం పాల్గొని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నేతలు గోషామహల్ నియో జకవర్గంలో టి.డి.పి. అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తే, పార్టీకి మరింత బలం పెరుగుతుందని, నియోజవకర్గంలో సరియైన నాయకత్వం లేకపోవడంతో, పార్టీ సభ్యత్వంకు కాస్త అడ్డంకులు ఏదురవుతుందని బక్కని నర్సింహులుకు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు ఉన్నారని, అయితే,పార్టీ నాయకులమధ్య తగిన సమన్వయం లేకపోవడంవల్ల ,పార్టీ సభ్యత్వంకు ఆదరణ తగ్గుతుందని, ఒకవేళ పార్టీ నేతలందరు ఒకే త్రాటీమీదకువచ్చి పనిచేస్తే, నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలు ముందుకు వచ్చే అవకాశం ఉందని వారు బక్కని నర్సింహులుకు వివరించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. నేతలు రాం నారాయణ యాదవ్, ఊర్మిళాదేవి,కె.డి. దినేష్,టి. అనిల్,ఘన్‌శ్యామ్ భాటీ,వినోద్, ఆనం ద్‌సింగ్,డి. గోపాల్‌రావు, అమర్‌నాథ సింత్, ఏ. శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్ అందచేసిన ఎస్‌బిఐ జీవిత భీమా సభ్యులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మానవ సేవే మాధవ సేవ అన్న నన్నుడిని నిజం చేస్తూ సమాజ సేవలో ఎప్పుడు ముందుండే మనస్తత్వం కలిగిన ఒ సైనికుడి సతీమణి అక్కేపల్లి హేమలత ఒ మృాఎతుడు శంకరంపేట-ఆ: మల్కాపూర్ వాసి విజయరామరాజు కుటుంబానికి ఎస్. బి. ఐ భీమా సభ్యుల వారి ఆర్థిక సహాయం చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.గుండె సంబంధిత వ్యాధితో ఇటీవల విజయ రామ రాజు మరణిం జరిగింది. మరణాంతరం విజయరామరాజు యొక్క నామిని అయిన అతని భార్య సునీత గారికి అల్వాల్ ఎస్. బి. ఐ., లైఫ్ బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ బోండల, అక్కపల్లి హేమలత లైఫ్ మిత్ర ఏజెంట్ నాగేష్ ఆధ్వర్యంలో ఎస్. బి. ఐ., జీవిత భీమా నందు విజయరా మరాజు కూతురు మధుర పేరుపైన స్మార్ట్ స్కాలర్ చిల్డ్రన్స్ పాలసీ ద్వారా డెత్ క్లెయిమ్ 5,00,000 రూపాయలకు చెక్కు అందించడం జరిగింది, డెత్ క్లైమ్ తో పాటు పాలసీ కొనసాగింపబడుతుంది మిగతా ప్రీమియం అమౌంటు బ్యాంకు చెల్లిస్తుంది. మెచ్యూరిటీ అమౌంటు పాలసీ పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నామినీ సునీత గారు మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ ఈ పాలసీ కట్టడం ద్వారా మా కుటుంబం రోడ్డు మీద పడకుండా మమ్మల్ని కాపాడింది అని తను ఎంతో బాధతో తన భర్తను తలుచుకుంటూ ఎవ్వరు లేని సమయంలో తన కుటుంబానికి భరోసా ఇచ్చేది కేవలం బీమా మాత్రమే అని ప్రస్తుతం ఉన్న ఈ సమాజంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకొని ధీమాగా ఉండండి అని చెప్పడం జరిగింది. వీరితోపాటు ఎల్. ఎమ్ ఫిరంగి యాదగిరి,ఎల్. ఎమ్. ఎస్.నగేష్, ఎల్. ఎమ్. రమేష్, ఎల్. ఎమ్. సంతోష్ తదితరులు ఉన్నారు.

## కలుషిత మంచినీటి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా

### హామీ ఇచ్చిన డిప్యూటీ మేయర్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడ డివిజన్ పరిధిలో చింత బావి మరియు దూద్ బావి ప్రాంతాల్లో బస్తీ వాసులు ఎదుర్కొంటున్న కలుషిత మంచినీటి సమస్యపై ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని వారి నివాసంలో బస్తీ వాసులు కలిసి సమస్యపై వివరాలు అందజేస్తూ ఫిర్యాదు పత్రం సమర్పించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు డిప్యూటీ మేయర్ జలమండలి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫిర్యాదు పత్రం తీసుకున్న డిప్యూటీ మేయర్ సమస్యను త్వరలోనే పరిష్కరించి బస్తీ వాసులకు పరిశుద్ధమైన మంచినీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నారాయణ స్కూల్‌లో ఈ కిడ్స్ పోటీలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):జల్ పల్లి, శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో ఈ కిడ్స్ పోటీలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ లో జరిగిన ఈ కిడ్స్ పోటీలలో భాగంగా చిన్నారులు పాటలు,కథలతో స్కూల్ ఉపాధ్యాయులను, వారి తల్లిదండ్రులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ కోఆర్డినేటర్ ప్రియాంక, ప్రిన్సిపల్ రవికుమార్, హరిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 28) : మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో గల చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. భక్తులు, భజన బృందం ఆధ్వర్యంలో భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించిన హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు









హయత్ నగర్, మేజర్ న్యూస్ః పుస్తక మహోత్సవం హైదరాబాద్ బుక్ ఫెయిర్–2024 ను శనివారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సందర్శించారు. కళాశాలలోని గ్రంథాలయ శాస్త్ర విభాగం, తెలుగు విభాగం, అర్థశాస్త్రం, హిందీ విభాగం, అన్ని శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శనకు వెళ్లగా, ఇలా వివిధ రకాల పుస్తకాలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా విద్యార్థులకు పుస్తకాలపై అవగాహన పెరుగుతుందని, విద్యార్థులు వ్యక్తిత్వ వికాసము కమ్యూనికేషన్స్ స్కిల్స్, పోటీ పరీక్షలకు ఉపయోగపడేటువంటి పుస్తకాలను కూడా సందర్శించారని పుస్తకాలపై అవగాహన కల్పించామని కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ దుర్గ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో తెలుగు విభాగ అధిపతి డాక్టర్ నరసింహ మాట్లాడుతూ బుక్ ఎగ్జిబిషన్లో అన్ని భాషలకు సంబంధించిన పుస్తకాలు, ప్రభుత్వ ప్రచురణలు తెలుగు అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్, చిల్డ్రన్ బుక్ ట్రస్ట్, అన్ని కరకాల పబ్లిషర్లు ఇక్కడ పుస్తకాలు ఎగ్జిబిషన్లో ఉంచారని, విద్యార్థులు వాటిని ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరికిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిర, అపర్ణ చతుర్వేది, మల్లేశం, వెంకటలక్ష్మి, సుబ్రమణ్యం, యాదయ్య, ప్రవీణ్, అవేస్, శేఖర్, బాల నరసింహ, యాదగిరి, మక్ల, నరసింహ, మహబూబ్, తదితరులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి


### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసనసభ్యులు కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పల్లవి మోడల్ స్కూల్ నందు ప్రథం అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడల ద్వారా శారీర దారుఢ్యంతో పాటు మానసిక ధైర్యం పెంపొందుతుందని అన్నారు. అంతక ముందు ఎమ్మెల్యే విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, జగన్, డైరెక్టర్లు విద్యాధర్, గిరిధర్, ప్రిన్సిపల్ ధనలక్ష్మి, నాయకులు కిషోర్ చారి, శ్రీకాంత్, జల్దా లక్ష్మి నాథ్, సంక్షేమ సంఘం నాయకులు దిలీప్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవ ర్ల సమస్యలను పరిష్కరించండి – మల్‌రెడ్డి రాంరెడ్డికి ఆటో డ్రైవర్ల వినతి

వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్, ఎల్బీనగర్ నుండి ఐఎస్‌సదన్ వరకు ఆటోలు నడిపే దాదాపు 3 వందల మంది ఆటోడ్రైవర్లు శనివారం రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ని కలిసి తమ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. గత మూడు రోజుల నుండి పోలీసులు ఎస్ఎన్‌రెడ్డి గార్డెన్స్, గ్రీన్‌పార్క్ కాలనీ వరకు మాత్రమే అనుమతిస్తున్నారని దీన వల్ల తమకు ప్రయాణీకుల సంఖ్య తగ్గి పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదురువుతున్నాయని వివరించారు. తాము తిరిగి ఐఎస్ సదన్ వరకు సేవలు అందించేందుకు అనుమతించాలని మల్‌రెడ్డికి వివరించారు.




## ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందుగా గొంతు విప్పిన నాయకుడు పీజేఆర్ : బండపల్లి భవాని శంకర్




రహ్మత్‌నగర్,మేజర్‌న్యూస్ః సీఎల్పీ నాయకుడు, మాజీ మంత్రి స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతి రోజును పురస్కరించుకొని కాంగ్రేస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, కంటేస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవాని శంకర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రహ్మత్‌నగర్ చౌరస్తాలో ఉన్న పీజేఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పీజేఆర్ అమర్ రహే అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఎంత ముఖ్యమో గుర్తించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముందుగా గొంతు విప్పిన నాయకుడు పీజేఆర్ అని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన దినచర్యగా కొనసాగిస్తు ఎంతో మంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన మహానుభావుడు మరణించి ఎంతకాలమైనా ప్రజలు పీజేఆర్‌ను మరచిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి ఘననివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): భారత మాజీ ప్రధాని దివంగ త మన్మోహన్‌సింగ్ పార్థీవదేహాన్ని శనివారం సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి సందర్శించి ఘనంగా నివాళులర్పించినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి న్యూఢిల్లీలో మాజీ ప్రధాని నివాసానికి చేరుకొని మన్మోహన్‌సింగ్‌కు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు ఆయన వెల్లడించారు. సందర్భంగా అధ్యాపకుడిగా, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థికశాఖమంత్రిగానే కాకుండ పదేండ్ల కాలం భారతప్రధానిగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలను వంశీచంద్‌రెడ్డి గుర్తుచేశారని బికెఆర్ తెలిపారు. మన్మోహన్‌సింగ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణా బీసీ మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పెద్ద సన్యాసిరావు యాదవ్ ఎన్నిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ మహాసభ విస్తృాఎత నిర్మాణంలో భాగంగా తెలంగాణా బీసీ మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిని శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు హాజరవగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు చేతుల మీదుగా పెద్ద సన్యాసిరావు యాదవ్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సన్యాసిరావు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పూర్తి విశ్వాసంతో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు తన వంతు సేవ చేస్తానని తెలిపారు. బీసీ మహాసభ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవిఎం శ్రీధర్ వర్మ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి చల్లా భరత్, సాంస్కృాఎతిక విభాగం జిల్లా అధ్యక్షులు కూతలి వేణుగోపాల్, జిల్లా ప్రచార ఇంచార్జి క్యాత్రమోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ విందుకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ చర్చి పాస్టర్లు క్రిస్మస్ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని శనివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, క్రిస్మస్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేయమని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ సోదర సోదరీమణులకు, వారు అందరూ కలిసి ఐక్యంగా ఒకే చోట కలయికగా ఉండాలనే ఆకాంక్షతో, వారికి విందును ఏర్పాటు చేసుకోవడానికి సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులందరూ కుత్బుల్లాపూర్ గ్రామంలోని యెహోవా నిస్సి చర్చ్ కు, నేడు రాత్ర 7 గంటలకు విచ్చేసి, క్రిస్మస్ విందులో పాల్గొనాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు స్వీత్ బాబు, ఉపాధ్యక్షులు మార్క్, ప్రధాన కార్యదర్శి సత్యానందం, సంయుక్త కార్యదర్శి పాల్, కోశాధికారి జాన్, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రాంబాబు, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 28 )ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సిఎం క్రీడా పోటీల్లో(ట్రైతలాన్) రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడా పోటిల్లో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి హరినాథ్‌రెడ్డి రన్నింగ్‌రేస్ 600, 100 మీటర్స్ మరియు లాంగ్‌జంప్‌లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించగా శనివారం మున్సిపల్ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి విద్యార్థిని శాలువాతో సత్కరించి విద్యార్థులకు క్రీడా పోటీలకు కావలిసిన క్రీడా సామాగ్రిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ నిరంజన్, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రవన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.